కాణిపాకం ఆలయ ఈఓ పదవీ కాలం ఏడాది పొడిగింపు

ఈఓపెంచల కిషోర్

కాణిపాకం,నవంబర్ 25 ప్రభాతవార్త:

కాణిపాకం స్వయంభు శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి కె పెంచల కిషోర్ పదవీ కాలాన్ని మరో ఏడాది పొడిగిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. గత ఏడాది నవంబర్ 29న రెవెన్యూ శాఖ జీఏడీలో పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.పెంచల కిషోర్‌ను డిప్యుటేషన్‌పై దేవాదాయశాఖకు బదిలీ చేస్తూ కాణిపాకం ఆలయ ఈఓ టగా ప్రభుత్వం నియమించింది. అప్పటి నుండి ఆయన ఆలయ ఈఓగా విధులు నిర్వహిస్తున్నారు. గత ఏడాది కాలంలో వివాద రహితుడుగా వుంటూ దేవస్థానంను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. ఈనేపథ్యంలో పెంచల కిషోర్ పదవీ కాలాన్ని మరో ఏడాది కాలం పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్వర్వులు జారీ చేసింది. ఈ మేరకు వచ్చే నెల 6నుండి వచ్చే ఏడాది డిసెంబర్ 5వరకు ఏడాది కాలం పొడిగిస్తూ దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ హరి జవహర్‌లాల్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

వైభవంగా శ్రీపద్మావతి అమ్మవారి పంచమీ తీర్థం

శోభాయమానంగా సిరులతల్లికి స్నపనతిరుమంజనం
శ్రీవారి కానుక కమలముల హారం, వజ్రాల అడ్డి
అసంఖ్యాకంగా పాల్గొన్న భక్తజనులు
ధ్వజావరోహణంతో ముగిసిన కార్తీక బ్రహ్మోత్సవం

తిరుచానూరు, నవంబర్ 25, ప్రభాతవార్త

శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో చివర రోజు అమ్మవారికి ఎంతో విశిష్టమైన పంచమి తీర్థం వేలాది భక్తుల నడుమ వేడుకగా నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీ పద్మావతి అమ్మవారు అవతరించిన పంచమి తిథిని పురస్కరించుకుని కార్తీక బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన మంగళవారం పంచమీ తీర్థం అశేష భక్తజనవాహిని మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని పల్లకీలో ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులను అనుగ్రహించారు. అనంతరం అమ్మవారికి ఆస్థానం నిర్వహించి ఉత్సవర్లను ఊరేగింపుగా పంచమీతీర్థ మండపానికి వేంచేపు చేశారు. తిరుమల శ్రీవారి ఆలయం వద్ద తెల్లవారుజామున 4.30 గంటలకు బయలుదేరిన సారె ఉదయం 11 గంటలకు తిరుచానూరు అమ్మవారి ఆలయానికి చేరుకుంది. అర్చకులు పంచమి తీర్థ మండపంలో సారెను అమ్మవారికి సమర్పించి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. అనంతరం కన్నుల పండుగ స్నపనతిరుమంజనం చేపట్టారు. అనంతరం పద్మ పుష్కరిణిలో వేలాది భక్తులు వీక్షిస్తుండగా చక్ర తల్వార్ను ముహూర్త సమయంలో పుష్కరిణిలో స్నానమాచరించడంతో వేలాద భక్తులు గోవింద నామస్మరణ నడుమ చక్రస్నానం ముగిసింది. అసంఖ్యాకంగా పవిత్రస్నానం ఆచరించిన భక్తులు ఆధ్యాత్మిక తన్మయత్వాన్ని పొందారు. రాత్రి ధ్వజఅవరోహణంతో కార్తీక బ్రహ్మోత్సవాలు ముగిసింది.

పద్మావతి అమ్మవారికి సారే

-భక్తితో కాలినడకన తిరుచానూరు తీసుకెళ్ళిన అధికారులు

తిరుమల,నవంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:
తిరుచానూరు పద్మావతిఅమ్మవారికి బ్రహ్మోత్సవాల్లో పంచమితీర్థంరోజు సమర్పించే పవిత్రమైన సారేను మంగళవారం వేకువజామున తిరుమల నుండి తీసుకెళ్ళారు. సుగందద్రవ్యాలు కలగలిపిన మిశ్రమం విమానప్రాకారంలో ఊరేగింపు నిర్వహించిన అనంతరం గర్భాలయంలో శ్రీవారి వక్షస్థల లక్ష్మీ అమ్మవారికి ఏకాంతంగా తిరుమంజనం చేపట్టారు. ఉదయం 4.30గంటలకు తిరుమల ఆలయం నుండి టిటిడి చైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఈఓ అనిల్‌కుమార్‌సింఘాల్ దంపతులు,అదనపు ఈఓచిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు, జెఈఓ వీరబ్రహ్మం, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, టిటిడి సివిఎస్ఓ కెవి మురళీకృష్ణ దంపతులు,ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాధం, ఆలయ పేష్కార్ రామకృష్ణ ,బోర్డు సభ్యులు తదితరులు కాలినడకన ప్రసాదాలు, తులసి, పట్టువస్త్రాలు,ఆభరణాలు సారేను తిరుపతి నగర వీధుల మీదుగా తిరుచానూరుకు చేర్చారు.

సిరులతల్లికి ఛాంగుభళా...!

తిరుచానూరు పద్మావతిఅమ్మవారి బ్రహ్మోత్సవాల్లో చివరిదైన పంచమీతీర్థం రోజు తిరుమల నుండి వచ్చిన సారేకు స్వాగతం పలుకుతూ కోలాటభజనల్లో ఎస్వీ ఆయుర్వేద వైద్యవిద్యార్థినులు. తాము పద్మావతిఅమ్మవారికి భక్తులేమంటూ కోలాట భజనలతో మరిపించారు.

ప్రభాతవార్త-తిరుపతి

ధ్వజావరోహణం చేస్తున్న అర్చకులు

రైతులగురించి ఆలోచించేది సిఎం చంద్రబాబే :అమరనాథ్‌రెడ్డి

పెద్దపంజాణి, నవంబర్ 25 ప్రభాతవార్త

రైతులగురించి ఆలోచించేది సిఎం చంద్రబాబునాయుడేనని ఎమ్మెల్యే అమరనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని శివాడి గ్రామంలో రైతన్నా..మీకోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈసందర్భంగా ఇంటింటికి వెళ్లి రైతులకు పంచసూత్రాల కార్యక్రమంపై కరపత్రాలు పంపిణీ చేవారు. రానున్న ఐదేళ్లలో ఐదువిధానాలతో ఈ కార్యక్రమం రూపకల్పన చేశారన్నారు. నీటిభద్రత, డిమాండ్ ఆధారిత పంటలసాగు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వంనుంచి మద్దతు ధర కల్పన లక్ష్యాలతో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. వైకాపా పాలనలో బిందుసేద్యాన్ని మూలనపెట్టేశారన్నారు. కూటమి ప్రభుత్వం పాలనలో రైతులకు అన్నదాత సుఖీభవ పథకంలో ఇరవై వేలు అందిస్తున్నట్లుచెప్పారు. రాయలసీమను సస్యశ్యామలం చేయాలని హంద్రీ-నీవా ద్వారా చెరువులకు నీరు అ ందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ రాజన్న, సర ్పంచ్ లలితమ్మ గిరి, తహశీల్దార్ హనుమంతు, ఎ ంపిడిఒ బాలాజీ, ఎఒ హేమలత, స్థానిక నేతలు పాల్గొన్నారు.

గంగనీటితో మూడు నియోజకవర్గాలు సస్యశ్యామలం

- ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

బాలాయపల్లి, నవంబర్ 25, ప్రభాతవార్త

తెలుగుగంగ కాలువ నీటితో వెంకటగిరి, గూడూరు, సూళ్లూరుపేట నియోజకవర్గం సస్యశ్యామలం అవుతాయని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. మండలంలోని ఊట్లపల్లి 5వ తెలుగు గంగ బ్రాంచి కెనాల్ కాలువ నుండి సూళ్లూరుపేట, గూడూరు, వెంకట గిరి నియోజకవర్గాలకు నీటిని వెంకటగిరి ఎమ్మెల్యే కురుకొండ్ల రామకృష్ణ, సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్‌లు విడుదల చేశారు. ముందుగా గంగమ్మకు పూజలు నిర్వహించి జల హారతి ఇచ్చి, సాంప్రదాయ బద్ధంగా పసుపు, కుంకుమ, జాకెట్లతో నీటిలోనికి సమర్పించి గేట్లు ఎత్తి ఎమ్మెల్యేలు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామకృష్ణ మాట్లాడుతూ గతంలో రాత్రి సమయాలలో నీటి కోసం రైతులు ఇబ్బందులు పడే వారిని, కొన్ని సమయాల్లో తెలుగుగంగ అధికారులు కేసులు కూడా పెట్టే వారిని అన్నారు. ఇప్పుడు అలాంటి పరిస్థితులు లేవని బాలాయపల్లి మండలంలో 44 చెరువులకు, 4650 ఎకరాలకు తెలుగు నీటిని పంటల సంరక్షణకు వినియోగించుకోవచ్చని అన్నారు. వైసీపీ ప్రభుత్వం యూరియా పై దుష్ప్రచారం చేస్తున్నారని నమ్మవద్దని కోరారు. రైతులు అడిగినంత యూరియా తెప్పించి ఇస్తున్నామన్నారు. సూళ్లూ రుపేట ఎమ్మెల్యే విజయశ్రీ మాట్లాడుతూ రైతుల నీటి కోసం 5వ బ్రాంచి కెనాల్ విడుదల చేయడం సంతోషంగా ఉందన్నారు. కృష్ణానది నుంచి సోమశిల, కండలేరు డ్యాముల నుంచి నీటిని తీసుకుని వచ్చి నీరు తక్కువగా ఉన్న ప్రాంతాలలో ఈ ప్రాజెక్టు ఎంతగానో ఉపయోగస్తుందన్నారు. గూడూరు శాసనసభ్యులు సునీల్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు చేసిన సంక్షేమ పథకాలు పథకాలు ఎమ్మెల్యేలు, నాయకులు గతంలో తెలియజేయకపోవడం వల్ల ఓటమిపాలైనట్లు తెలిపారు. గూడూరు నియోజకవర్గంలో 66 చెరువులకు 40 వేల ఎకరాలకు ఈ నీరు ఉపయోగపడుతుం దన్నారు. ఎమ్మెల్యేలు అందరూ ఈ నెల 29 వరకు ప్రజల వద్దకే వెళ్లి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. సూపర్ సిక్స్ హామీలన్నీ నెరవేర్చినట్లు తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు పట్టించుకోలేదని విమర్శించారు. ఈ నీటి విడుదల కార్యక్రమంలో తెలుగు గంగా ఎస్సీలు సుబ్రహ్మణ్యేశ్వర రావు, రాధాకృష్ణ, ఈ ఈ శ్రీనివాసరావు, డీఈలు సుధాకర్ నాయుడు, రాజశేఖర్ రెడ్డి పూర్ణచంద్రరావు, సాగునీటి సంఘం అధ్యక్షులు రావి మస్తాన్ నాయుడు, టిడిపి నేతలు దారసి కోటి, మురళి, ఆది వెంకట కృష్ణారెడ్డి, షేక్ హఫీజ్, సీసీ నాయుడు, గోళ్ల మధు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

అర్హత ఉన్నా "రుయా అభిప్రాయం" దేనికి..?

సదరం సర్టిఫికెట్లు కోసం రుయాకు పరుగులు
ఆర్థోపెడిక్ డాక్టర్ పావన్ చర్యల పట్ల అసంతృప్తి

చంద్రగిరి, నవంబర్ 25 ప్రభాతవార్త:

అంగవైకల్యం సర్టిఫికెట్ పొందడానికి అర్హత వున్నప్పటికీ రుయా వైద్యుల అభిప్రా యం ఎందుకని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక క మ్యూనిటీ హెల్త్ సెంటర్ (ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి)లో ఆర్థోపెడిక్ డాక్టర్ పావన్ సదరం సర్టిఫి కెట్లను మంజూరు చేస్తున్నారు. అయితే 90 శాతం పైగా ప్రత్యేక ప్రతిభావంతులను తిరుపతి రుయా వైద్యుల అభిప్రాయం తీసుకురావాలని పంపడం పట్ల ప్రత్యేక తీవ్ర అవస్థలు పడుతున్నారు. చంద్రగిరిలో సదరం స్లాట్ బుక్ చేసుకునే వెసులుబాటు వుండ టంతో పెద్ద సంఖ్యలో ఇక్కడికి సర్టిఫికెట్ల కోసం వస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రత్యేక ప్రతిభావంతుల సౌకర్యార్థం జిల్లా కలెక్టర్ స్పందించి తిరుపతి రుయా నుండి సదరం సర్టిఫికెట్ల మంజూరు కొరకు మాత్ర మే ఆర్థోపెడిక్ సీనియర్ డాక్టర్‌ను ఇక్కడ ఏర్పాటు చేయగలిగితే బాధితులకు సౌకర్యవంతంగా వుంటుంది. అంగ వైకల్యంతో సదరం సర్టిఫికెట్స్ కోసం వచ్చే బాధితుల వేదన వర్ణణాతీతంగా వున్నప్పటికీ మా వెతలు పట్టించుకునేదెవరంటూ దీనంగా దిక్కులు చూస్తున్నారు. గత వైసిపి ప్రభుత్వంలో ఇష్టారాజ్యంగా (అన్నీబాగున్నా) వైకల్యం సర్టిఫికెట్లు మంజూరు చేయడంతో ఇబ్బడిముబ్బడిగా పెన్షన్లు పొందారు. అయితే కూటమి ప్రభుత్వం పెన్షన్లపై సమగ్ర పరీక్షలు నిర్వహించి, అనర్హులను తొలగించాలని ఆదేశించింది. ఈ క్రమంలో అనేక మంది అనర్హుల పించన్లతో పాటు అర్హుల పెన్షన్లు సైతం తొలగించారు. దీంతో బాధితులు చంద్రగిరి ఏరియా ఆసుపత్రితో పాటు తిరుపతి రుయాకు తిరగాల్సి వస్తున్నది.

భూసేకరణ, నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి : కలెక్టర్

తిరుపతి కలెక్టరేట్, నవంబర్ 25 ప్రభాతవార్త:

వైజాగ్, చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్, జాతీయ రహదారులు, క్రిష్ సిటీ, ఏపీఐఐసీ సంబంధించి దుగ్గరాజపట్నం పనులు, శ్రీ సిటీలోని ఎల్జి కంపెనీకి సంబంధించి అంశాలపై వలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులను ప్రణాళిక భద్రంగా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జాతీయ రహదారులకు, రైల్వే ప్రాజెక్ట్ పనులు, వైజాగ్ చెన్నై కారిడార్ పైప్ లైన్ పనులు, క్రిష్ సిటీ, ఏపీఐఐసీ సంబంధించి దుగ్గరాజపట్నం పనులు, శ్రీ సిటీలోని ఎల్జి కంపెనీకి సంబంధించి అంశాలు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ అంశాలు, నిర్మాణ పురోగతి పనులపై జిల్లా కలెక్టర్ వర్చువల్ విధా నంలో, తిరుపతి, శ్రీకాళహస్తి, సూళ్ళూరుపేట, ఆర్డిఓలు రాంమోహన్, భానుప్రకాష్ రెడ్డి, కిరణ్మయి, ఏపిఐ.సిడిసి సిఈ, నాగభూషణం, క్రిస్ సిటీ పిడి ఆంజనేయులు, ఏపిఐఐసి నెల్లూరు జడ్ఎం ఎల్. శివకుమార్, జాతీయ రహదారుల పిడి లు, సంబంధిత మండలాల తహసీల్దార్లు, కాంట్రాక్టర్లు,తదితర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మా ట్లాడుతూ... తిరుపతి జిల్లాలో వైజాగ్ చెన్నై కారిడార్ పైపు లైను పనులు, జాతీయ రహదారులు, క్రిష్ సిటీకి సంబంధించి భూ సేకరణకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో తిరుపతి ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ విజయ్ భరత్ రెడ్డి, కృష్ణపట్నం పవర్ కార్పోరేషన్ అధికారి హర్షవర్ధన్ రెడ్డి, క్రిస్ సిటీ అధికారి వెన్నకేశవులు, భూసేకరణశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేక దినోత్సవం

తిరుపతి విద్య, నవంబర్ 25 ప్రభాతవార్త:

శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, మహిళా అధ్యయన కేంద్ర అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి. ఉమాదేవి నేడు అంతర్జాతీయ స్త్రీ హింసా వ్యతిరేక దినోత్స వ అవగాహన కార్యక్రమాన్ని అన్నమయ్య సర్కిల్, బైరాగి పట్టేడ ఆర్చ్ వద్ద ఉన్న ప్రభుత్వ బిసి హాస్టల్లోని కాలేజీ అమ్మా యిలకు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ డి. ఉమాదేవి మా ట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా నేటి సమాజంలో స్త్రీలు టెక్నాలజీ ఎంత పెరిగినా,ప్రభుత్వం ఎన్ని కఠిన చట్టాలు తీసుకొచ్చినా మహిళలు హింసకు గురి అవు తూనే ఉన్నారని తెలిపారు.గృహహింస,అత్యాచారాలు,లైంగిక వేధింపుల వల్ల మహిళల ఆత్మహత్యల సంఖ్య పెరుగుతోందని, వీటిని అరికట్టే ఉద్దేశంతో ఐక్యరాజ్యసమితి 1999 డిఈసి 17న తీర్మానం చేసింది. ప్రతి సంవత్సరం నవంబర్ 25వ తేదీని మహిళలపై హింస వ్యతిరేక దినంగా పాటించాలని అందులో పేర్కొంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ హాస్టల్ వార్డెన్ రాధా రాణి,మహిళా అధ్యయన కేంద్ర రీసెర్చ్ అసిస్టెంట్ డాక్టర్.ఎం. ఇంద్రాణి విద్యార్థులు పాల్గొన్నారు.

శివయ్య సన్నిధి సమాచార లోపం-భక్తులకు శాపం

దేవస్థానం అధికారులుఎందుకు ఇలా చేస్తున్నారు?
పాలకుని పాదర్శకత ప్రకటనలకే పరిమితమా?

శ్రీకాళహస్తి,నవంబర్ 25 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఎన్నో మార్పులు చేర్పులు చేపడుతున్నా రు. భక్తుల సౌకర్యార్థం చేపడుతున్న సంస్కరణలకు సంబందించి ఎందుకో అధికారులు బయట పెట్టడం లేదు. గతంలో ఇక్కడ దర్శనాలు చేసుకున్న భక్తులు మరో సారి వచ్చి ఇవేమి సంస్కరణలు ముందుగా ప్రకటించాలి కదా? అని పెదవి విరుస్తున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన వాయులింగేశ్వరుడు అభిషేక ప్రియుడంటారు. ఇక్కడ ఐదు కాలాల్లో అభిషేకాలు నిర్వహి స్తారు.గతంలో ఒక్కొక్క కాలానికి పది మందిని అనుమతించే వారు.అయితే అభిషేకాల ప్రాధాన్యత ప్రచారం జరిగిన నేపథ్యంలో బాగా భక్తుల సంఖ్య పెరిగింది.దాంతో ఒక్కొక్క కాలానికి కనీసం 50 మందిని అనుమతించే వారు.అయితే ఇటీవల అభిషేకాల టిక్కెట్లును 'ఆన్ లైన్ చేసారు.' భక్తుల సౌకర్యార్థం తీసుకున్న నిర్ణయం మంచిదే.అయితే ఈ విషయం భక్తులకు తెలియటానికి అధికారులు విస్తృత ప్రచారం చేయాల్సి ఉంది. బాగా ప్రచారం జరిగిన తరువాత ఆచరించి ఉండాలి.కానీ అలా కాకుండా అధికారులు నిర్ణయం తీసుకున్నారు.దాంతో పొరుగు రాష్ట్రాల ప్రజలకు తెలియకుండా ఇక్కడకు అభిషేకాల కోసం వచ్చి తిప్పలు పడుతున్నారు.టిటిడిలో కూడా ఆన్‌లైన్లో కొన్ని టిక్కెట్లు ఆఫ్‌లైన్‌లో కొన్ని టిక్కెట్లు కేటాయిస్తున్నారు.కానీ శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆఫ్ లైన్‌లో ఇఒ పర్యవేక్షణలో టిక్కెట్లున్నా ఎందుకో ఇవ్వటం లేదు.ఇక్కడ ప్రోటోకాల్ ఎఇఒను సంప్రదిస్తున్న వారికి ఆయన చెబుతున్న సమాధానం పలువురిని ఆశ్చర్యపరుస్తుంది. ఇక మరి కొత్త అంశం ఆలయ సమయాలను ప్రస్తుతం 'కార్తీక మాసంలో ఎలా సమయాలను' పాటించారో అలాగే పాటించాలని ఆలయాధికారులు అర్చకులను ఆదేశించినట్లు చర్చించుకుంటున్నారు. అయితే ఈ విషయం బయటకు చెప్పకపోవటంతో భక్తులు ఇబ్బంది కరంగా మారింది.ఆలయ సమయాలను కూడా బహిరంగ పరచకుండా వ్యవహరించటం గమనిస్తే ఆలయ పాలనలో ఎందుకీ రహస్యాలు. ఆలయం భక్తుల కోసమా? లేక అధికారుల కోసమా? అని భక్తులు చర్చించుకుంటున్నారు.ఇటీవల కార్తీక మాసం సందర్భంగా 'వన భోజనం' కార్యక్రమాలను ఏర్పాటు చేసారు.కానీ ఎవ్వరికి సమాచారం ఇవ్వలేదు.మధ్యాహ్నం భోజనానికి సంబంధించి 12.40లకు మీడియా గ్రూప్‌లో పొందుపరచటం గమనిస్తే ఆలయ పిఆర్ఓ విభాగం నిర్లక్ష్యం స్పష్టంగా తెలుస్తుంది. అయితే పాలకులు సమావేశాలు ఏర్పాటు చేసినపుడు పారదర్శకత అంటూ గొప్పలు చెప్పుకోవటం తప్ప ఆచరణలో ఏం జరుగుతుందనేది క్షేత్ర స్థాయిలో తెలుసుకోక పోవటం గమనించదగ్గ విషయం.ఇక నెల రోజులుగా పాలకమండలి కూడా ఉంది.కానీ వారుకూడా పట్టించుకోక పోవటం గమనిస్తే భక్తుల పట్ల గల గుర్తింపుకు నిదర్శనం అనే విమర్శలు చోటు చేసుకున్నాయి.

రైతన్న - మీ కోసం కార్యక్రమం ప్రారంభం

పుతలపట్టు, నవంబర్ 25, ప్రభాతవార్త మండలంలో గ్రామ పంచాయితీలలో రైతన్న మీ కోసం కార్యక్ర మాలు వ్యవసాయాధికారి మధురవాణి ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి రైతు ఇంటికి వెళ్ళి ముఖ్యమంత్రి సందేశ పత్రాన్ని అందజేసి పథకాలని వివరించి రైతాంగ సమస్యలు నాయకులు తెలుసుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించుటకు ప్రభుత్వం రైతులను మీ కోసం అనే అమలు చేయమని ఆదేశించనున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు గుంఊటరు మురళి, ఏఈఓ ప్రసన్న కుమార్, విఆర్ఓ తదితరులు పాల్గొన్నారు.

హ్యాండ్ బాల్ పోటీలో సదుం గురుకుల విద్యార్థులకు ద్వితీయ స్థానం

సదుం నవంబర్ 25 ప్రభాతవార్త స్థానిక మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల మరియు కళాశాల లో సీనియర్ ఇంటర్ చదువుతున్న విద్యార్థులు యుగంధర్, రాజేష్ ప్రకాశం జిల్లా సింగరాయ కొండలో మంగళవారం నాడు జరిగిన రాష్ట్ర స్థాయి ఎస్ జి ఎఫ్ ఐ అండర్ 19 హ్యాండ్ బాల్ చిత్తూరు జిల్లా జట్టులో పాల్గొని చిత్తూరు జిల్లా జట్టు రాష్ట్ర స్థాయి లో ద్వితీయ స్థానం పొందినట్టు ఎం జె పి పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపల్ జయసింహ నాయుడు తెలియజేశారు. ఎంజేపీ విద్యార్థులు క్రీడల్లో అన్ని విభాగల్లోనూ విజయాలు సాధిస్తుండడం పట్ల వ్యాయామ ఉపాధ్యాయుడు శేఖర్ ని, క్రీడాకారులను, కళాశాల ప్రిన్సిపల్ జయసింహ నాయుడు, ఉపాధ్యాయ బృందం,పలువురు క్రీడా అభిమా నులు ప్రత్యేకంగా అభినందనలు తెలియశారు,విద్యార్థులకు శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు.

ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌కు సిబిఎస్ఇ గుర్తింపు - ఛైర్మన్ బిఎం దయానిధి

కుప్పం, నవంబర్ 25 ప్రభాతవార్త కుప్పంలోని ఢిల్లీ ఇ ంటర్నేషనల్ పబ్లిక్ స్కూల్‌కు సిబిఎస్ఇ గుర్తింపు లభించిందని ఎస్వీ గ్రూప్స్ ఛైర్మన్ బిఎం దయానిధి తెలిపారు. ఇటీవలే సిబిఎస్ఇ బృ ందం తమ పాఠశాలను సందర్శించిందన్నారు. సిబిఎస్ఇ గుర్తింపుకు అవసరమైన అన్నివసతులు తమ పాఠశాలలో ఉండడంతో వెంటనే అనుమతులు లభించాయన్నారు.విద్యార్థులకు నాణ్యమైన,విలువలతో కూడిన విద్యను అందించడమే తమ లక్ష్యమన్నారు. విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించేలా తగు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ లోహిత కృష్ణ పాల్గొన్నారు.

రైతు సంక్షేమం కోరేది కూటమి ప్రభుత్వం

కుప్పం, నవంబర్ 25 ప్రభాతవార్త సిఎం చంద్రబాబు నాయుడునేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమం కోరే ప్రభుత్వమని టిడిపి మండల అధ్యక్షు డు రాజగోపాల్ పేర్కొన్నారు.మంగళవారం మండలం లోని కొటాలూరు, అడవిబూదుగూరు పంచాయతీల్లో రైతన్నా..నీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈసం దర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం చంద్రబాబు పంచసూత్రాలను వ్యవసాయ రంగంలో తీసుకు రావాలని నిర్ణయించారన్నారు. ఈసందర్భంగా సిఎం చంద్రబాబు సందేశపత్రాన్ని రైతులకు చదివి విన్పించి అందజేశారు. రైతుల కోసం కూటమి ప్రభుత్వం వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న పథకాల గురించివివరించారు. ప్రభుత్వం అన్నదాతకు అండగా నిలుస్తు ందన్నారు. రైతులు కూడా ప్రభుత్వ పథకాలు, రాయితీలు సద్వినియోగం చేసుకోవడంతో పాటు ప్రకృతి, సేంద్రీయ వ్యవసాయ విధానాలపై మక్కువ చూపించాలని సూచించారు. కార్యక్రమంలో డిఎఒ మురళీకృష్ణ, హార్టీకల్చర్ ఎడి పల్లవి, మాజీ ఎంపిపి సాంబశివ ం, మాజీ ఎంపిటిసిలు విభూషణ్,నాగరాజు, మాజీ సర్పంచ్‌చిట్టిబాబు, నేతలు సుబ్బు, గాయత్రి రైతులు పాల్గొన్నారు.

దివ్యాంగుల సంఘ అధ్యక్షుడికి సత్కారం

కుప్పం, నవంబర్ 25 ప్రభాతవార్త కుప్పం నియోజ కవర్గ దివ్యాంగుల సంఘ అధ్యక్షుడు మురళిని మంగ ళవారం కుప్పం కొత్తపేట టిడిపి ఇన్‌చార్జ్ ముఖేష్ (అప్పు) అధ్వర్యంలో స్థానిక శ్రీ పెద్దపల్లి గంగమ్మ ఆలయంలోఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా మురళి మాట్లాడుతూ సిఎం చంద్రబాబునాయుడు, నేతల సహకారంతో దివ్యాంగుల సమస్యల పరిష్కా రంకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో కడ సభ్యుడు రాజ్‌కుమార్, మున్సిపల్ అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్, క్లస్టర్ ఇన్‌చార్జ్ కన్నన్, టిఎన్ఎస్ఎఫ్ నేత మునెప్ప, నేతలు వరదరాజులు, సుకుమార్, ఉదయ్, హరినాథ్‌గౌడ్, లోకి, అంజి, ప్రసాద్,కిరణ్ పాల్గొన్నారు.

కడ పి.డి.చే కొత్తపేటలో రోడ్ల పరిశీలన

కుప్పం, నవంబర్ 25 ప్రభాతవార్త సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలతో పట్టణ అభివృద్ధిలో భాగంగా స్థానిక కొత్తపేటలో రోడ్డును విస్తరించాలని నిర్ణయిం చిన విషయం విదితమే. మంగళవారం కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ స్థానిక నేతలతో కలసి కొత్తపేట – వడ్డిపల్లి రోడ్డు నిర్మాణ ప్రాంతాన్ని పరిశీ లించారు. రహదారికి అనుసంధానంగా డ్రైన్లు, ప్రజల రాకపోకలకు తీసుకోవాల్సి న చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు.ప్రజలుకూడా రోడ్డు విస్తరణకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు,కడ సభ్యుడు రాజ్‌కుమార్, మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్, క్లస్టర్ ఇన్‌చార్జ్ కన్నన్, మాజీ ఎఎంసి ఛైర్మన్ సతే ్యంద్రశేఖర్, యూనిట్ ఇన్‌చార్జ్ అప్పు,నేతలు సుకుమార్, లోకేష్, హరినాథ్‌గౌడ్, వేలు, కందస్వామి, మదన్ పాల్గొన్నారు.

గుడుపల్లెలో సహాయ పరికరాల గుర్తింపు శిబిరం

గుడుపల్లె, నవంబర్ 25 ప్రభాతవార్త స్థానిక జడ్పీ హైస్కూల్‌లో ప్రభుత్వం ఆదేశాలతో వికలాంగులు, వృద్ధులకుసహాయ పరికరాల గుర్తింపుకోస ం నిర్వహించిన శిబిరానికి విశేష స ్పందన లభించింది. తహశీల్దార్ సీతారాం శిబిరంను పరిశీలించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న ఈ శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కుప్పం నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన 423మంది ఈ శిబిరంలో పరికరాలకు నమోదు చేసుకున్నారు.కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు సుబ్బు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రాళ్లబూదుగూరులో రైతన్నా..మీకోసం

శాంతిపురం, నవంబర్ 25 ప్రభాతవార్త మండలం చంద్రబాబునాయుడు ఆదేశాలతో రైతన్నా..మీకోసం నేతలు రైతులను కలసి పంచసూత్రాల కరపత్రాలు సంక్షేమంకు తీసుకుంటున్న చర్యలు, పథకాల అమలు నేతలు మణి, బసవరాజు, నాగరాజు, హరినాథరెడ్డి

గురుకుల హాస్టల్‌లో చీపురు పట్టిన పికెఎం ఉడా ఛైర్మన్

రామకుప్పం, నవంబర్ 25 ప్రభాతవార్త స్థానికడా॥ అంబేద్కర్ గురుకుల పాఠశాల బాలుర హాస్టల్‌లో పికె ఎం ఉడా ఛైర్మన్ డా॥ బిఆర్ సురేష్‌బాబు ఆకస్మిక తనిఖీ చేశారు. హాస్టల్‌లోని గదుల్లో చెత్త పేరుకు పోవడంపై అసంతృప్తి వ్యక్తం చేసి తనే స్వయంగా చీపురు పట్టి గదులు శుభ్రం చేయడం మొదలు పెట్టారు. హాస్టల్‌లో చెత్తను తక్షణమే తొలగించాలని పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందినిఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, పరిశుభ్రతపై ఎలాంటి రాజీ ఉండబోదన్నారు. హాస్టల్‌పై ప్రత్యేక శ్రద్ధ చూపి విద్యార్థులకుఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.నేతలు మునస్వామి, కామరాజునాయక్,రఫీ తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీలో హ్యాట్రిక్ సాధించిన చిత్తూరు బాలికలు

చౌడేపల్లి, నవంబర్ 25 ప్రభాతవార్త

అండర్-17బాలికల కబడ్డీ పోటీల్లో చిత్తూరు జిల్లా బాలికలు విజయకేతనం ఎగరేసి వరుసగా మూడు సార్లు గెలచి హ్యాట్రిక్ సాధించారు. గెలుపొందిన బాలికలకు అభినందన సభ ఏర్పాటు చేసి విజయోత్సవం చేసుకొన్నారు. ఇటీవల కర్నూలులో జరిగిన రాష్ట్రస్థాయి అండర్-17 బాలికల కబడ్డీ పోటీల్లో చిత్తూరు జిల్లా జట్టు విజయం సాధించింది. అంతే కాకుండా గడచిన రెండు సార్లు రాష్ట్రస్థాయిలో గెలుపొందగా ఈ దఫా హ్యాట్రిక్ విజయం సాధించారు. దీంతో మండలంలోని పంచాయతీ కేంద్రం పుదిపట్ల ఉన్నతపాఠశాలలో విజయోత్సవ సభను ఏర్పాటు చేసారు. విజయవాణి విద్యాసంస్థల అధినేత నాయుని చంద్రశేఖర్‌మూర్తి గెలుపొందిన బాలికలకు శుభాకాంక్షలు తెలిపారు. క్రీడాకారులు, క్రీడల యొక్క ప్రాముఖ్యత, సమాజ మనుగడను వివరించారు. పుంగనూరు రోటరీ క్లబ్ అధ్యక్షుడు నానాబాల గణేష్ వారందరికీ ప్రోత్సా హకాలతోపాటు ప్రశంసా ప్రతాలందించారు. హ్యాట్రిక్ సాధించిన టీముగా రాష్ట్రంలోనే చిత్తూరు బాలికలు చరిత్ర సృష్టించారని ఈ సందర్భంగా వక్తలన్నారు. ప్రధానోపాధ్యాయురాలు పద్మజ, పిడి వెంకటేషు, పిఇటిలు ఉమాదేవి, భవాని, చంద్ర, నితిన్‌కుమార్, అజయ్, దొరై, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, స్థానికులు పాల్గొన్నారు.

పార్టీ కార్యక్రమాల్లో అందరూ పాల్గొనాలి

సదం నవంబర్ 25 ప్రభాతవార్త వైసిపి నిర్వహించే కార్యక్రమాల్లో గ్రామ ప్రాంతాల నుంచి పై స్థాయి వరకు నాయకులందరూ పాల్గొనాలని మాజీ మంత్రి పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం ఆయ నసదుం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా గొంగి వారి పల్లి పంచాయతీ పొట్టెంవారిపల్లి, బూరగమంద పంచాయతీ చీకల చేను గ్రామాలలో నిర్వహించిన కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాలలో నాయకులందరూ పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ చీకల చేనుకు చెందిన వైసీపీ పార్టీ నాయకుడు రామ్మూర్తిని పరామర్శించారు. ఆయన వెంట వైసిపి పార్టీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, జెడ్పిటిసి సభ్యుడు సోమశేఖర్ రెడ్డి, వైస్ ఎంపీపీ ధనంజయ రెడ్డి, వైయస్ఆర్సిపి చిత్తూరు జిల్లా ఐటీ వింగ్ అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి,రమేష్ రెడ్డి , గణేష్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

కళాశాల మౌళిక వసతులు పరిశీలించిన జడ్పి సిఈఓ

పాలసముద్రం, నవంబర్ 25 ప్రభాతవార్త మండలం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గతంలో కురిసిన వర్షాల కు కళాశాల భవనం లోపల నీరు కారడం తో విద్యార్థులకు ఇబ్బందికరంగా ఉండడం తో కళాశాల ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా దీనిపై స్పందించిన కలెక్టర్ జడ్పీ సీఈఓ రవికుమార్ నాయుడు ను వెంటనే కళాశాల భవనాన్ని పరిశీలించాలని సూచించడంతో మంగళవారం జడ్ పి సీఈఓ కళాశాల భవనాన్ని పరిశీలించారు .ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కళాశాల ఆవరణంలో ప్రమాదకరమైన లోతైన గుంత ఉందని దీని కారణంగా విద్యార్థులకు ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయని దీన్ని వెంటనే పూడ్చాలి లని సీఈఓ దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన జడ్పి సీ ఈ ఓ త్వరలోనే కలెక్టర్ తో మాట్లాడి భవనానికి మరమ్మతులు చేయడం మరియు గుంత కు కంచ వేయిస్తామని హామీ ఇచ్చారని ప్రిన్సిపల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి సతీష్, కళాశాల ప్రిన్సిపాల్ హేమలత మరియు పి ఆర్ ఈ ఈ నవీన్ పాల్గొన్నారు.

తహసిల్దారుగా కళ్యాణి బాధ్యతలు స్వీకరణ

చిత్తూరుహెల్త్, నవంబర్ 25 ప్రభాతవార్త: చిత్తూరు రూరల్ తహసిల్దారుగా కళ్యాణి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. బంగారుపాళ్యం డిప్యూటీ తహసిల్దారుగా విధులు నిర్వహిస్తున్న కళ్యాణిని కలెక్టర్ సుమిత్‌కుమార్ చిత్తూరు రూరల్ ఫుల్ అడిషనల్ ఛార్జ్ తహసిల్దారుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు కళ్యాణి మంగళవారం చిత్తూరు రూరల్ తహసిల్దారు కార్యాలయంలోని ఆమె ఛాంబర్‌లో తహసిల్దారుగా బాధ్యతలు స్వీకరించారు.

అన్నదాత అభివృద్ధికి పంచ సూత్రాలు

- రాష్ట్ర తెలుగుదేశం అధికార ప్రతినిధి వెంకటేల సురేంద్రకుమార్

చిత్తూరుహెల్త్, నవంబర్ 25 ప్రభాతవార్త: అన్నదాతను అభివృద్ధి పథంలో తీసుకెళ్ళడానికి, రైతుకు అండగా నిలవడానికి సిఎం నారా చంద్రబాబునాయుడు పటిష్టమైన పంచసూత్ర ప్రణాళికతో ముందడుగు వేస్తోందని రాష్ట్ర తెలుగుదేశం అధికార ప్రతినిధి వెంకటేల సురేంద్రకుమార్ పేర్కొన్నారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో వున్నప్పటికీ రైతు సంక్షేమం కోసం సిఎం నారా చంద్రబాబునాయుడు పుష్కలంగా నిధులు విడుదల చేస్తున్నారన్నారు. అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్ యోజన పథకంలో భాగంగా ఈ ఏడాది తొలి రెండు విడతల్లో రూ.6,310 కోట్లు రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేయడం జరిగిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం నీటి భద్రత, ప్రకృతి సేద్యం, టెక్నాలజీ వినియోగం, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ సహాయం అనే పంచసూత్రాలతో రైతును రాజు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందడుగు వేస్తోందన్నారు.

సిద్ధి వినాయక గోసంరక్షణ ట్రస్ట్‌కు లక్ష విరాళం



కాణిపాకం, నవంబర్ 25 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో అమల వుతున్న గోసంరక్షణ ట్రస్ట్‌కు ఓ భక్తుడు మంగళ వారం లక్ష రూపాయలను విరాళంగా అందజేశారు. గుంటూరుకు చెందిన జి.సిద్ధిసాయి అనే భక్తుడు 1,00,016 రూపాయలను విరాళంగా అందజేశారు. దాతలు విరాళ మొత్తాన్ని దాతలు ఆలయ ఏఈఓ రవీంద్రబాబుకు అందజేశారు. దాతలకు ఆలయ సం ప్రదాయం ప్రకారం స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో టెంపుల్ ఇన్స్ పెక్టర్ చిట్టిబాబు, దాత కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

ఏపీఎన్‌జీజీఓస్ వైస్ ప్రెసిడెంట్‌గా సుబ్రమణ్యంరెడ్డి ఎన్నిక

తవణంపల్లె, నవంబర్ 25 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిడెడ్, గెజిడెడ్ అసోసియేషన్ బంగారు పాళ్యం తాలూకా యూనిట్ వైస్ ప్రెసిడెంట్‌గా తవణంపల్లె మండలంలకు చెందిన టి.సుబ్రమణ్యరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, మంగళవారం మండల కేంద్రం బంగారుపాళ్యంలో ఏపీ ఎన్‌జీఓ జిల్లా అధ్యక్షుడు రాఘవులు ఆధ్వర్యంలో బంగారుపాళ్యం తాలూకా కమిటి ఎన్నికలు నిర్వహించారు. ఈమేరకు తవణంపల్లె మండలంకు చెందిన హెల్త్ అసిస్టెంట్ టి.సుబ్రమణ్యంరెడ్డిని వైస్ ప్రెసిడెంట్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన సుబ్రమణ్యంరెడ్డిని మండల వైద్యాధికారులు డాక్టర్ రపియాంక, డాక్టర్ మోహన్‌వేలు, సీహెచ్ఓ జ్ఞానశేఖర్, సిబ్బంది ఘనంగా సత్కరించారు.

కారు ఢీకొని మోటారు సైక్లిస్ట్ మృతి

తవణంపల్లె, నవంబర్ 25 ప్రభాతవార్త: కారు ఢీకొనడంతో మోటారు సైక్లిస్ట్ అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మండలం లోని తిరుపతి-బెంగుళూరు సిక్స్‌లేన్ రోడ్డు కె.పట ్నం పై ఓవర్‌పై మంగళవారం జరిగింది.స్థానిక పోలీసుల కథనం మేరకు వివరాలి లావున్నాయి. ఐరాల మండలం పుత్రమద్దికి చెందిన రవీంద్రయ్య (59) అనే వ్యక్తి దుయం 11.20 గంటలకు చిత్తూరు నుండి తిరుపతి-బెంగుళూరు సిక్స్‌లేన్ రోడ్డు మీదుగా మోటారు సైకిల్‌పై ఇంటికి తిరిగి వెళుతుండగా కె.పట ్నం పై ఓవర్‌పై వెనుక నుండి వస్తున్న కారు వేగంగా వచ్చి ఢీకొంది. దీనితో రవీంద్రయ్య రోడ్డుపై పడడంతో తీవ్రగాయాలై అక్కడిక్కడే మృతి చెందాడు కారు డ్రైవర్ కార్తీక్ నిర్లక్ష్యంగా అజాగ్రత్తగా నడపడం వల్లనే ఈప్రమాదం జరిగిందని తెలిపారు.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మండలంలో గ్రూప్ రాజకీయాలు చేస్తే సహించం

- పార్టీ నిర్ణయాలను అందరూ పాటించాలి - శాప్ ఛైర్మన్ రవి నాయుడు

కల్లూరు, నవంబర్ 25, ప్రభాతవార్త పులిచర్ల మండలంలో టిడిపిలో గ్రూపు రాజకీయాలు చేస్తే సహించమని శాప్ ఛైర్మన్, పుంగనూరు నియోజకవర్గ టిడిపి సంస్థాగత ఎన్నికల పరిశీలకులు రవి నాయుడు అన్నారు. పులిచెర్లలో మంగళవారం తెలుగుదేశం పార్టీ మండల కమిటీ ఎన్నిక కోసం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఛైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ పులిచెర్ల మండలం తెలుగుదేశం పార్టీకి కంచుకోట లాంటిదని అలాంటి బలమైన మండలంలో గ్రూప్లో రాజకీయాలకు అసలు చోటు ఉండకూడదని స్పష్టం చేశారు. పార్టీ క్రమశిక్షణ విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం తప్పదని అన్నారు. పార్టీ నియమాలను అతిక్రమిస్తే సంబంధిత నాయకులకు సోకాజ్ నోటీసులు జారీ చేస్తామని అవసరమైతే వేటు వేయడం లాంటి చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం అధ్యక్ష పదవి కోసం అభిప్రాయాలు సేకరించగా పలువురు తమకే కావాలని పట్టుబడడం ఏకాభిప్రాయం కుదరకపోవడంతో మండల కార్యవర్గం ఎంపిక వాయిదా పడింది. ఈ సమావేశంలో సింగల్ విండో అధ్యక్షులు లెక్కల ధనుంజయ నాయుడు, మండల పరిశీలకులు గౌస్ అహ్మద్, అమర్నాథరెడ్డి, టిడిపి నాయకులు కృష్ణమూర్తి నాయుడు, కుమార్ రెడ్డి, బండ్ల రమేష్, ముల్లంగి వెంకటరమణ ,నుబ్బారెడ్డి, దేవేంద్ర, నజీర్, ఇనాయ్ తుల్లా, వెంకటరమణ నాయుడు, మహేష్ వెంకటరమణ, మనోహర్ శెట్టి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్థిక నిరక్షరాస్యత అవగాహన సదస్సు

పాకాల, నవంబర్ 25, ప్రభాతవార్త

పాకాల మండలంము కావలి వారి పల్లి గ్రామంలో పాకాల పిఏసిఎస్ ఖాతాదారులకు మరియు సంఘ సభ్యులకు ఆర్థిక నిరక్షరాస్యతపై అవగాహన సదస్సు సంఘ అధ్యక్షురాలు అయిన క్రిష్ణమనేని సావిత్రి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో అధ్యక్షురాలు మాట్లాడుతూ సంఘము నందు రైతులు అందరూ రూ:300 చెల్లించి సభ్యత్వము తీసుకుని అదే విధంగా సంఘం ద్వారా అందిస్తున్న స్వల్పకాలిక, దీర్ఘకాలిక ఋణములు, హౌస్ మార్టిగేజ్ లోన్స్ పొంది తిరిగి సకాలంలో ఋణములు చెల్లించి రైతులు అందరూ అభివృద్ధి బాటలో పయనిస్తూ సంఘంను కూడా బలోపేతం చేయవలసినదిగా కోరారు. ఈ సమావేశంలో డిసిసిబి సూపెర్వైషర్ ఈ. దొరస్వామి, సంఘ డిఈఓ బి మురళి కృష్ణ, గ్రామ సర్పంచ్ చెంగళ్రాయులు, సంఘ సిబంది, రైతులు పాల్గొనారు.

వి కోట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డ్రగ్స్‌పై అవగాహన సదస్సు..

వి.కోట, నవంబర్ 25 ప్రభాతవార్త:

వి.కోట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డ్రగ్స్ పైన అవగాహన కార్యక్రమాన్ని ఈగల్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ బాలకృష్ణ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ కు దూరంగా ఉండి మంచి భవిష్యత్తును ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వి.కోట సిఐ సోమశేఖర్ రెడ్డి విచ్చేసి విద్యార్థులకు మత్తుపదార్థాల వలన కలిగే దుష్పరిణామాలు తెలియజేస్తూ వాటికి దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.డ్రగ్స్ పై ఎటువంటి సమాచారాన్ని అయినా పోలీస్ సిబ్బందికి తెలియచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

పాలంబాట పట్టిన ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్

చిత్తూరురూరల్, నవంబరు 25 ప్రభాతవార్త: చిత్తూరు

రూరల్ మండలం పాలూరు గ్రామపంచాయతీ పాలం తోపు గ్రామంలో ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ మంగళవారం రెండవరోజు రైతన్నా మీ కోసం కార్యక్రమంలో పాలంబాట పట్టారు. పొలం గట్లపై నడుస్తూ రైతులతో ముచ్చటిస్తూ వారికి అన్నదాత సుఖీభవ డబ్బులు వచ్చాయా అని ఆరాతీసారు. డబ్బులు అందాయని రైతులు సంతోషంగా సమాధా నం చెప్పడంతో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు మంచిపాలన అందిస్తున్నా రనీ, అందరికీ మంచే జరుగుతుందని తెలిపారు. అనంతరం గ్రామంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ప్రభుత్వం అనేక ఆర్థిక ఇబ్బందులు వున్నా రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ప్రతి హామిని నెరవేరుస్తున్నారనీ ఇప్పటికే సూపర్‌సిక్స్ హామిలను అమలు చేసి చరిత్ర సృష్టించారన్నారు. అనంతరం గ్రామంలో తిరుగుతూ రైతన్నా నీ కోసం కరపత్రాలను అందరికీ అందజేసారు. ఈ కార్యక్ర మంలో మేయర్ అముద, చుడా చైర్‌పర్సన్ కఠారిహేమలత, మార్కెటి కమిటీ చైర్మెన్ యూస్సీవెం కటేష్‌యాదవ్, వ్యవసాయశాఖ అధికారి మురళీకృష్ణ, హార్టికల్చర్ డిడి మధుసూదన్‌రెడ్డి, డిసిఎంవవాసు, ఏఎంసి కార్యదర్శి ఇందుమతి, ఏడీ ఉమ, ఎంపిడివో శ్రీనివాసులు, ఏఓ వేణుగోపాల్, మాజీ ఎమ్మెల్సీ బిఎన్ రాజసింహులు, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ అనురాధ, నాయకులు రఘు, మోహన్‌రాజ్, శశికర్ బాబు, శ్యామ్, గిరి, మండల గ్రామ కమిటీ సభ్యులు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అనాధలకు దుప్పట్లు పంపిణీ

చిత్తూరురూరల్, నవంబరు 25 ప్రభాతవార్త:

చలితీవ్రత ఎక్కువ వున్న ప్రాంతాల్లో వృద్ధులు, అనాధలు నిరుపేదలకు మంగళవారం మాజీ టౌన్ బ్యాంకు డైరెక్టరు పార్థసారధినాయుడు దుప్పట్లను పంపిణీ చేసారు. పట్టణంలోని ధర్మరాజుల గుడివీధిలో ఇటీవల నీటి వరద ఎక్కువై సర్వం కోల్పోయిన బాధితులకు దుప్పట్లను పంచిపెట్టారు. గత కొద్ది సంవత్సరాలుగా నిరుపేదలకు తన వంతు సహాయంగా సేవా కార్యక్రమాలు చేస్తున్నానని, ఎవ్వరూ లేని అనాధలు అనారోగ్యంతో బాధపడుతుంటే తన దృష్టికి తీసుకొస్తే ఆర్థికసహాయం అందిస్తానని పార్థసారధినాయుడు తెలిపారు.

సమన్వయంతోనే సమస్యలు పరిష్కారం : ఎంపిపి

వెదురుకుప్పం, నవంబర్ 25 ప్రభాతవార్త :

ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కలిసి పనిచేయడం వల్లనే మండలాభివృద్ధి సాధ్యమ వుతుందని ఎంపిపి బండి నాగరాణి మంగళవారం పేర్కొన్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపిపి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి మండలంలో సమస్యలు గుర్తించి, పరిష్కరించే దిశగా పనిచేయాలన్నారు.ప్రభుత్వం ప్రవేశ పెట్టుతున్న సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో పేదలందరికి పారదర్శకంగా అందేలా చూడవలసిన బాధ్యత ఉద్యోగుల పై ఉంటుందన్నారు. ప్రతి మూడు నెలలకు ఒక్కసారి నిర్వహించే సాధారణ సర్వసభ్య సమావేశంకు అధికా రులు మొక్కుబడిగా హాజరుకాకుండా బాధ్యతతో శాఖపరంగా అమలు చేసిన పథకాలు, భవిష్యత్తులో చేపట్టనున్న సంక్షేమ కార్యక్రమాల వివరాలు ప్రజాప్రతినిధులకు వివరించాలని సూచించారు. గత సమావేశంలో ప్రజాప్రతినిధులు సభ ముందు ఉంచిన సమస్యల పరిష్కారం చూపడం జరిగిందా? లేదా కారణాలు తెలియపరచాలని చెప్పారు. అనంతరం శాఖాల వారిగా సమీక్ష నిర్వహించారు. తిప్పినాయుడుపల్లె సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి మ

పరశురామేశ్వరుని సన్నిధిలో యశోద ఆసుపత్రి ఎండి

శ్రీకాళహస్తిరూరల్, నవంబర్ 25 ప్రభాతవార్త

ఏర్పేడు మండలం గుడిమల్లంలో వెలసిన అనందవల్లి సమేత పరశురామేశ్వరాలయంలో మంగళవారం సికిందరాబాద్‌లోని యశోద హాస్పిటల్ ఎండి దేవేంద్రరావు కుటుంబసమేతంగా దర్శించుకున్నారు.వారికి ఆలయ ముఖ ద్వారం వద్ద ఆలయమర్యాదలతో మాజీ చైర్మెన్ బత్తల గిరినాయుడు, ఆలయ ఇఒ రామచంద్రారెడ్డిలు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వారికి ఆలయ మర్యాదలతో వేదపండితుడు వంశీచే ప్రత్యేకాశీర్వచనాలు అందించి తీర్థ ప్రసాదాలను అందించారు.ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి రూ.10,332లు విరాళం అందించారు

మైనారిటి నాయకుని సన్మానం

శ్రీకాళహస్తి,నవంబర్ 25 ప్రభాతవార్త శ్రీకాళహస్తి పట్టణ తెలుగుదేశం మైనారిటి సెల్ అధ్యక్షులుగా నియమించబడిన అబ్దుల్ కరిను మంగళవారం సిమెంట్స్ అధినేత సారధ్యంలో మైనారిటి ముస్లింలు సత్కరించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి మైనారిటి నాయకులకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని, నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పిస్తున్నారని వివరించారు. అంతేకాక సామాజిక అభివృద్ధికి ప్రత్యేకంగా దృష్టి పెట్టారన్నారు. ఈ కార్యక్రమాల్లో షేక్ ఇలియాబ్‌జాబు, రపీ, అబ్దుల్ హమీద్,ల సారథ్యంలో సన్మానం ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమాల్లో టౌన్‌బ్యాంకు అధ్యక్షులు షేక్ ఖాదర్‌బాషా, మాజీ టౌన్‌బ్యాంకు చైర్మెన్ డివి నారాయణ,జిలాని బాషా, బషీర్,అస్మద్, సాజిద్, ముజీబ్, చాంద్‌బాషా,గగన్,ఆరీఫ్, జాకీర్, రహీమ్, అర్షద్, పాండు,రాము, వరుణ్, కృష్ణ, ప్రభాకర్,అబ్దుల్,లైటింగ్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు

స్కూల్ కాంప్లెక్స్ సి.ఆర్.ఎం.టిలకు సోషల్ ఆడిట్‌పై శిక్షణ

తిరుపతి విద్య, నవంబర్ 25 ప్రభాతవార్త: తిరుపతి డివిజన్ పరిధిలోని క్లస్టర్ కాంప్లెక్స్ సి.ఆర్.ఎం.టిల కోసం నిర్వహించిన ఒకరోజు సోషల్ ఆడిట్ (పర్ఫార్మెన్స్ ఎవల్యూషన్ టూల్)శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.స్థానిక నెహ్రూ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సంబంధిత సెక్టోరియల్ అధికారి డాక్టర్ సుధాకర్ నాయుడు మాట్లాడుతూ,పాఠశాలలో జరుగుతున్న బోధన, పిల్లలు నేర్చుకొనే ప్రక్రియ,వనరుల వినియోగం, విద్యార్థుల హాజరు,అభ్యసనా స్థాయిలు వంటి అంశాలను విద్యార్థులు, తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు, కమ్యూనిటీగా కలిసి విశ్లేషించి మెరుగుపరచుకునే వ్యవస్థే సోషల్ ఆడిట్ అని లీప్ యాప్ లో ఆరు డోమైన్ లందు మొత్తం నలభై రెండు అంశాలకు సంబంధించిన వివరణలు పొందుపరచాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారి డాక్టర్ సుధాకర్ నాయుడు,ఎంఈఒ భాస్కర్ నాయక్, ప్రత్యామ్నాయ పాఠశాలల సమన్వయ అధికారిణి మీనాక్షి, జి.సి.డి.ఒ పుష్ప, భువనేశ్వరి తో పాటుమాస్టర్ ట్రైనర్ ధనపాల్,సి ఆర్ ఎం టి లు పాల్గొన్నారు.

గంగమ్మ గుడికి ఆర్యవైశ్యుల విరాళం

తిరుపతి విద్య, నవంబర్ 25 ప్రభాతవార్త: తాత్యయగుంట గంగమ్మ ఆలయానికి ఆర్యవైశ్య సంఘం ఆరులక్షల వెయ్యిన్ని నూట పదహారు రూపాయలు విరాళం అందించింది.మంగళవారం ఉదయం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చేతుల మీదుగా పాలకమండలి చైర్మన్ మహేష్ యాదవ్‌కు చెక్కును ఆర్యవైశ్య సంఘం నేతలు దిండుకుర్తి నరసింహులు అందించారు.అమ్మవారి ఆలయ విస్తరణ కోసం స్థలం కొనుగోలుకు తమ ఆర్యవైశ్య సంఘం తమ వంతుగా ఆరు లక్షల విరాళం అందించిందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. గతంలోనూ గంగమ్మ ఆలయం కుంభాభిషేకం సమయంలో శిఖరాన్ని బంగారుతాపడం చేసే అదృష్టం తమ సంఘానికి కలిగిందని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దిండుకుర్తి నరసింహులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రాజా రెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకులు సుకుమార్,రమేష్, శ్రీరాములు,సురేష్, మధుసూదన్, రామ్మూర్తి, రమేష్, సందీప్, చంద్రశేఖర్, సుష్మ, శేఖర్ .శ్రీదేవి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సింగిల్‌విండో చైర్మన్‌ని పరామర్శించిన మాజీ మంత్రి రోజా

విజయపురం, నవంబరు 25 ప్రభాతవార్త: మండలంలోని ఎం.అగరం మాజీ సింగిల్‌విండో అధ్యక్షుడు బాలకృష్ణమనాయుడుని మాజీ మంత్రి రోజా ఆయన స్వగృహంలో మంగళవారం పరామర్శించారు. కర్మాగారంలో ప్రమాదవశాత్తు గాయపడి కోలుకుంటున్న వ్యక్తి పలకరించి పార్టీ ద్వారా వైద్య సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మండలంలోని జగన్నాథపురంలో ఇటీవల మృతి చెందిన నాగేంద్ర కుటుంబాన్ని పరామర్శించారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గోవర్ధన్‌నాయుడు, మండల వైసీపీ అధ్యక్షుడు శివరాజు, నాయకులు గుణశేఖర్‌రెడ్డి, బాబు, రమేష్, పాండ్యన్, నారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కొరడా: డీఎస్పీ

సత్యవేడు, నవంబరు 25 ప్రభాతవార్త: సత్యవేడు మండల పరిధిలో శ్రీసిటీ పరిసర ప్రాంతాల్లో మద్యం తాగి వాహనాలు నడపడం, బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగితే కఠిన చర్యలు తప్పవని శ్రీసిటీ డీఎస్పీ బి.వి.శ్రీనివాసులు, ఎస్ఐ అరుణ్‌కుమార్‌రెడ్డి హెచ్చరించారు. తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు శ్రీసిటీ డీఎస్పీ ఆధ్వర్యంలో శ్రీసిటీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు, ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్క్‌లో భాగంగా ఎస్ఐ అరుణ్‌కుమార్‌రెడ్డి, స్టాఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్క్‌లో భాగంగా 3 డ్రంక్ అండ్ డ్రైవ్ విత్ ఎఫ్ఐఆర్, 8 డ్రంక్ అండ్ డ్రైవ్ విత్‌ఔట్ ఎఫ్ఐఆర్, 25 ఓపెన్ బూసింగ్(బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించుట) కేసుల్లో ముద్దాయిలను మంగళవారం సత్యవేడు జడ్జి ముందు హాజరుపరచారు. ఈ కేసులో ముద్దాయిలకు డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారికి రూ.10 వేలు, ఓపెన్ బూసింగ్(బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించడం) కేసులో పట్టుబడిన వారికి వెయ్యి రూపాయలు జరిమానా సత్యవేడు జడ్జి విధించినట్లు తెలిపారు. మొత్తం రూ.1,35,000లు జరిమానా విధించడం జరిగిందన్నారు.

చంద్రగిరి నియోజకవర్గంలో

ఆలయాల అభివృద్ధికి సహకరించండి -టిటిడి ఛైర్మన్ నాయుడుకి ఎమ్మెల్యే నాని విజ్ఞప్తి

తిరుమల,నవంబర్ 25 ప్రభాతవార్త



ప్రతినిధి: తిరుపతి జిల్లాలోని చంద్రగిరి నియోజకవర్గం పరిధిలో పలు ఆలయాలను అభివృద్ధి చేయాలని, ఇందుకు టిటిడి నుండి సహాయసహకారాలందించాలని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తినాని కోరారు. మంగళవారం సా యంత్రం తిరుమలలోని ఛైర్మన్ క్యాంపు కార్యాల యంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. టిఎన్‌టియుసి రాష్ట్రనేత అమిలినేని మధుతో కలసి ఎంఎల్ఎ నాని ఛైర్మన్‌తో పలు విషయాలపై చర్చించారు. నియోజకవర్గంలోని అన్ని ఆలయాలకు టిటిడి సహకారం అందించాలని ఛైర్మన్‌ను కోరగా సానుకూలంగా స్పందించారు.

స్విమ్స్ సైకియాట్రీ విభాగం వారి ఆధ్వర్యంలో హై డిఫినిషన్ టిడిసిఎస్ చికిత్సలు ప్రారంభం

తిరుపతి హెల్త్, నవంబర్ 25, ప్రభాతవార్త శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్), సైకియాట్రీ విభాగం వారి ఆధ్వర్యంలో మంగళవారం నుండి హై డిఫినిషన్ టిడిసిఎస్ ద్వారా ఆత్యాధునిక చికిత్సలు ప్రారంభించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా. రామ్ తెలియజేశారు. స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డా. ఆర్.వి.కుమార్ మాట్లాడుతూ సైకియాట్రీ విభాగం వారి ఆధ్వర్యంలో హై డిఫినిషన్ టిడిసిఎస్ ప్రారంభించినట్లు, ఈ అత్యాధునిక పద్ధతిలో మెదడు నాడీ కణాలపై తక్కువ మోతాదులో విద్యుత్ ప్రవాహాన్ని అత్యంత ఖచ్చితమైన మానిటరింగ్‌తో అందించే నాన్‌ఇన్‌వేసివ్ బ్రెయిన్ స్టిమ్యులేషన్ టెక్నిక్‌గా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని, ఇప్పుడు స్విమ్స్ నందు ఆంధ్రప్రదేశ్‌లోనే మొట్ట మొదటి సారిగా సైకియాట్రీ విభాగంలో ఈ చికిత్సను ప్రవేశ పెట్టినట్లు దీనిని మానసిక పేషంట్లు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సైకియాట్రీ విభాగాధిపతి డా గణేష్ కుమార్ మాట్లాడుతూ మానసిక రోగుల కోసం హై డిఫినిషన్ టిడిసిఎస్ ఆత్యాధునిక చికిత్సను సైకియాట్రీ విభాగం నందు డా. గణేష్ కుమార్ ప్రారంభించి చికిత్సను అందించినట్లు తెలిపారు. ఈ చికిత్సలో డిప్రెషన్, ఆందోళన రుగ్మతలు, ఓసిడి, స్కిజోఫ్రేనియా భ్రాంతులు, అడిక్షన్ సంబంధిత సమస్యల్లో ఫలితాలను గణనీయంగా మెరుగుపరుస్తోందని, సైకియాట్రీలో ప్రధాన ప్రయోజనాలుగా మెదడులో సమస్యకు సంబంధించిన కచ్చితమైన ప్రాంతాలపై ప్రభావం, ఔషధాల ప్రభావాన్ని పెంచే అనుబంధ చికిత్స, నొప్పి లేకుండా, భద్రంగా, అత్యంత ఖచ్చితంగా దుష్ప్రభావాలు లేవు, రోజువారీ జీవితంలో అంతరాయం లేకుండా చికిత్స వుంటుందని పేర్కొన్నారు. అలాగే డిప్రెషన్ మరియు ఆందోళనలో ఉన్న మానసిక పేషంట్లకు హై డిఫినిషన్ టిడిసిఎస్ ద్వారా ముందుభాగం మెదడులో ఉండే కార్యాచరణ అసమతౌల్యాన్ని పునరుద్ధరిస్తూ, రోగులలో ఉత్సాహం పెరగడం, నిద్ర మెరుగుపడడం, ఆందోళన తగ్గడం, ఆలోచనా స్పష్టత మెరుగుపడడం లాంటి మార్పులు కనిపిస్తున్నాయని తెలిపారు. న్యూరాలజీ ఫిజియోథెరపీ రంగాల్లో కూడా స్విమ్స్ ఆసుపత్రిలో హై డిఫినిషన్ టిడిసిఎస్ చికిత్స ద్వారా స్ట్రోక్ తర్వాత రిహాబిలిటేషన్, క్రానిక్ నొప్పి, న్యూరోపాథిక్ నొప్పులు, చదవడంలో లేదా కదలికల్లో లోపాలున్న రోగుల్లో మెదడు రీమ్యాటెనింగ్, భద్రత కలగవచ్చు. మన ఆసుపత్రిలో హై డిఫినిషన్ టిడిసిఎస్ అత్యాధునిక మానిటరింగ్ సిస్టమ్‌తో, సైకియాట్రిస్టులు మానిటరింగ్ చేస్తూ, ప్రత్యేకమైన చికిత్స గదిలో నుంచి చికిత్సను అందించబడుతుందని తెలియజేశారు.

ఇంట్లోనే విద్యుత్‌షాక్‌కు గురై యజమాని మృతి

సత్యవేడు, నవంబరు 25 ప్రభాతవార్త: సత్యవేడు మండలం సిరుణంబుదూరు గ్రామంలో నివసిస్తున్న మలైయన్(38) ఇంట్లోనే విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందారు. మంగళవారం ఉదయం ఈ ప్రమాదం సంభవించింది. వివరాలు ఇలా... గ్రామంసమీప కాలనీలో దివంగత రామయన్‌కుమారుడు మలైయన్ నివసిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఉదయం 11 గంటల సమయంలో ఇంటి పనులు చేస్తూ కిటికీ ఇనుప గ్రిల్‌ని తాకడంతో విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. అయితే ఇంట్లో విద్యుత్‌వైర్లు ఇనుప గ్రిల్‌కి తాకడం వల్ల ఇంట్లో పూర్తిగా విద్యుత్ సరఫరా అయినట్లు తెలిసింది. ఈ క్రమంలోనే విద్యుత్‌షాక్‌కు గురైన మలైయన్ మృతి చెందినట్లు గ్రామస్తులు, పలువురు పేర్కొన్నారు. మృతి చెందిన మలైయన్‌కు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. మలైయన్ మృతి చెందడంతో కాలనీ వాసులు శోకసముద్రంలో మునిగిపోయారు. మృతదేహాన్ని సత్యవేడు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించడంతో వైద్యులు పోస్టుమార్టం నిర్వహించారు.

అర్ధ శతాబ్దపు సమస్య... అర్ధగంటలో పరిష్కారం..

రేణిగుంట నవంబర్ 25 ప్రభాతవార్త...50 సంవత్సరాలుగా పరిష్కారానికి నోచుకోలేని స్మశాన దారి సమస్యను రేణిగుంట తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి మంగళవారం అరగంటలో పరిష్కరించి అందరి మన్ననలు పొందుతున్నారు. రేణిగుంట మండలం అత్తూరు పంచాయతీ మొలగమూడి గ్రామ స్మశానానికి వెళ్లే దారి పూర్తిగా కొంతమంది భూకబ్జాదారుల ఆక్రమణకు గురైంది. గ్రామంలో శవ అంతిమ సంస్కారాలు నిర్వహించడానికి ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ వచ్చారు. గ్రామస్తులు అధికారులు, ప్రజా ప్రతినిధుల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగారు. అయినప్పటికీ పరిష్కారం లభించలేదు. గ్రామ సమస్యను గ్రామ పెద్దలు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, రేణిగుంట తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే, కలెక్టర్ల ఆదేశాల మేరకు తక్షణం స్పందించిన తాహసిల్దార్ హుటాహుటిన గ్రామానికి చేరుకొని గ్రామ పెద్దలతో సమావేశం నిర్వహించి స్మశాన దారి ఆవశ్యకతను అవగతం చేసుకున్నారు. అవసరమైన చర్యలు చేపట్టి ఆక్రమణలనుజెసిబి తో తొలగించి స్మశాన వాటికకు దారిని కల్పించి గ్రామస్తుల అభిమానం చూరగొన్నారు.

సిఆర్ఎస్ లో సిఆర్పిపై అవగాహన...

రేణిగుంట నవంబర్ 25 ప్రభాతవార్త.

రేణిగుంట (తిరుపతి) సిఆర్ఎస్ నందు మంగళవారం చీఫ్ వర్క్ షాప్ మేనేజర్ శ్రీనివాసరావు ఆదేశాలతో డిప్యూటీ సీఎంఈ ప్రమోద్ సూచనల మేరకు సివిల్ డిఫెన్స్ ఇన్స్ట్రక్టర్ జావిద్ అహ్మద్, జేఈఈ చంద్రశేఖర్ సివిల్ డిఫెన్స్ టీం ఆధ్వర్యంలో ఎమర్జెన్సీ రెస్క్యూ మెథడ్స్ పై అవగాహన కల్పించడం కోసం మార్గిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికులకు ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రధమ చికిత్స ఎలా చేయాలో కార్మికులకు తెలియజేశారు. ఈ మధ్యకాలంలో వయసుతో నిమిత్తం లేకుండా పలువురికి గుండెపోటు వస్తున్నదని సదరు గుండెపోటు వచ్చినప్పుడు ఊపిరి ఆగిపోకుండా సిఆర్పి విధానాన్ని ప్రతి కార్మికుడు ఉద్యోగి తెలుసుకోవాలన్నారు. సి ఆర్ పి చేయడం వల్ల ఇప్పటివరకు వేలాదిమంది ప్రాణాపాయం నుండి తప్పించుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో సేఫ్టీ ఆఫీసర్ హిమసాగర్,అధికారులు,సూపర్వైజర్లు,సివిల్ డిఫెన్స్ టీం సభ్యులు, కార్మికులు ఉద్యోగులు పాల్గొన్నారు.

జింగిలి పాళెం భూములను పంచాలి

శ్రీకాళహస్తిరూరల్,నవంబర్ 25 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి మండలంలోని ప్రభుత్వ మిగులు భూములను జింగిలిపాళెం రైతులకు పంచిపెట్టాలని కోరుతూ సిపిఎం సారథ్యంలో ఆందోళన చేపట్టారు.సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆంగేరి పుల్లయ్య సారథ్యంలో మిగులు భూముల్లో సిపిఎంజెండాలు నాటి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా పుల్లయ్య మాట్లాడుతూ నారాయణపురం సర్వే నెంబర్ 465లో సుమారు 15 ఎకరాల భూములు న్నాయని వాటిని సుమారు 15 సంవత్సరాలుగా దళితులు సాగు చేసుకుంటున్నారని వివరించారు. అయితే సాగు పట్టాలివ్వటంలో అధికారులు ఎందుకో మీన మేషాలు లెక్కిస్తున్నారని ధ్వజమెత్తారు. అయితే కొందరు దళితులు సాగు చేసుకుంటున్న భూములకు సంబందించి రెవెన్యూ అధికారులు గుట్టుచప్పుడు కాకుండా స్థానికేతరులకుపట్టాలిచ్చినట్లు పుల్లయ్య ధ్వజమెత్తారు. రెవెన్యూ అధికారులకు స్థానికేతరులపై ఎందుకింత ప్రేమో? అని ధ్వజమెత్తారు.స్థానికేతరులకు ఇచ్చిన పట్టాలను తక్షణమే రద్దు చేసి సాగు చేసుకకుంటున్న దళితులకు పట్టాలివ్వకుంటే జిల్లా వ్యాప్తంగా దళితులకు మద్దతుగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమాల్లో సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి, పెనగడం గురవయ్య, స్థానికులు ఈశ్వర్,మోహన్ కృష్ణ, శంకయ్య, హరీష్, వెంకట్రామయ్య, భారతి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీకార్యాలయం ఎదుటే దుర్గంధం

తొట్టంబేడు,నవంబర్ 25 ప్రభాతవార్త

తొట్టంబేడు మండలంలోని తొట్టంబేడు పంచాయతీ కార్యాలయం ఎదుట దుర్గంధంగా మారిందని ప్రజలు వాపోతున్నారు.పంచాయతీ పరిధిలోని ఎల్ఐసి కాలనీ నుంచి ఎంజిఎం సర్కిల్ వరకు మురుగునీటి కాలువను నిర్మించారు. కాలువలు నిర్మాణంలో నాణ్యత మాట దేవుడెరుగు.ఏ రోజు కా రోజు పరిశుభ్రం చేసే పరిస్థితి లేకపోవటంతో కాలువల్లో చెత్తా చెదారాలు, వ్యర్థాలు నిండి దుర్గంధ భరితంగా మారింది. పంచాయతీలోని గ్రామాల మాట దెవుడెరుగు పంచాయతీ కార్యాలయం ఎదుటే ఇలా ఉంటే పంచాయతీ ప్రజల ఆరోగ్యాలు ఎలా ఉంటాయని ప్రశ్నిస్తున్నారు. పంచాయతీలో నిదులు సుమారు రూ.50లక్షలు ఉన్నట్లు సమాచారం. కాలువలు పరిశుభ్రం చేయక పోవటం దారుణమని ప్రజలు చర్చించుకుంటున్నారు.ఇప్పటికైనా మొదట పంచాయతీకార్యాయంఎదుటకాలువలోనివ్యర్థాలను తొలగించి దుర్గంధను తొలగించాలని కోరుతున్నారు.

రాచగున్నేరి,తొండమనాడులో 'రైతు మీ కోసం'

శ్రీకాళహస్తిరూరల్,నవంబర్ 25 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి మండలంలోని పలు ప్రాంతాల్లో మంగళవారం శ్రీకాళహస్తి వ్యవసాయమార్కెట్ కమిటి చైర్మెన్ రంగినేని చెంచయ్యనాయుడు, గున్నేరి సింగిల్ విండో అధ్యక్షుడు బత్తిరెడ్డి సారథ్యంలో 'ప్రభుత్వం పిలుపు మేరకు'రైతు కోసం ప్రభుత్వం' అనే కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా యూరియా పంపిణి చేసారు. ఈ సందర్భంగా చెంచయ్య నాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతుల సంక్షేమానికి చేపడుతున్న పథకాలను ప్రజయోజనాలను వ్యవసాయాధికారులతో కలసి వివరించారు.నేడు ప్రభుత్వం రైతులను ఆర్థికంగా ఆదుకోనుటకు ఏడాదిలో రెండు విడ తలుగా అన్నదాత సుఖీభవ కార్యక్రమాల ద్వారా రూ.14వేలు అందిస్తుందన్నారు. అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికి యూరియా అందించుటకు రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ సర్పంచ్ బొల్లినేని జచగన్నాధం నాయుడు కామేష్‌యాదవ్, జగదీశ్వరరెడ్డి,చుక్కల రమేష్, కృష్ణయాదవ్,సి.ఈశ్వరరెడ్డి,గంగల పూడి హరి,కృష్ణమనాయుడు, రాఘవరెడ్డి, వ్యవసాయాధికారి రమేష్‌రెడ్డి, మార్కెట్ కమిటి కార్యదర్శి సెల్వకుమారిలు పాల్గొన్నారు.

మీ సేవా సూరికి డాక్టరేట్

శ్రీకాళహస్తి,నవంబర్ 25 ప్రభాతవార్త

శ్రీకాళహస్తిలో దీర్ఘకాలంగా మీ సేవ ద్వారా ప్రజలకు సేవలందిస్తున్న సూర్యకుమార్‌కు డాక్టరేట్ లభించింది. విశాఖపట్టణంలోని పార్క్ ఫంక్షన్ హాలులో అంతర్జాతీయ మానవ హక్కుల రక్షణ కమిషన్ మరియు ఆమెరికన్ విశ్వవిద్యాలయం సారథ్యంలో దేశంలోని వివిధ రంగాల్లో ప్రతిభ చూపి విశిష్ట సేవలందించిన వారిని గుర్తించి గౌరవ డాక్టరేట్‌లను అందించారు.ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో మీ సేవ ద్వారా ఎంతో సేవలందించి నందుకు గుర్తింపుగా డాక్టరేట్‌ను బహూకరించారు. ఈమేరకు అమెరికన్ యూనివర్శిటి వైస్ ఛాన్సలర్ గౌతమి మధుకృష్ణన్, అమెరికన్ యూనివర్శిటి డైరెక్టర్ జాకబ్, అంతర్జాతీయ మానవ హక్కుల రక్షణ కమిషన్ జాతీయ అధ్యక్షుడు ముజీబ్, ఎస్ఐ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

రైతన్న కోసం ఐదు సూత్రాల కార్యక్రమం

శ్రీకాళహస్తి రూరల్, నవంబర్ 25 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు పిలుపుతో తెలుగుదేశం వర్గాలు, వ్యవసాయాధికారులు గ్రామాలకు వెళ్ళి 'రైతన్న కోసం ఐదు సూత్రాలను' వివరిస్తున్నారు.ఈ నేపథ్యంలో మంగళవారంఏర్పేడు మండలం మన్న సముద్రం, మేర్లపాక,కందాడు గ్రామాల్లో తెలుగుదేశం నాయకులు రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురువారెడ్డి పర్యవేక్షణలో కార్యక్రమాలను నిర్వహించారు. రైతులకు నీటి లభ్యత,లాభసాటి పంటల విధానం అగ్రిటెక్‌ఫుడ్ ప్రాసెసింగ్,ప్రభుత్వ మద్దతు అనే ఐదు అంశాలకు సంబంధించి ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని ఇంటింటికి వెళ్ళి రైతులను చైతన్యవంతుల్ని చేస్తున్నారు.ఈ కార్యక్రమాల్లో రెడ్డివారి గురువారెడ్డితో పాటు జిల్లా పశువైద్యాధికారి రవికుమార్, ఏర్పేడు సింగిల్ విండో అధ్యక్షుడు కందాటి మహేష్‌రెడ్డి, తెలుగుదేశం నాయకులు కె కె రమణ, కృష్ణవేణి, మునెయ్య, సుధాకఅఎడ్డి, కేశినేనిసుబ్రమణ్యం,సదాశంకర్‌నాయుడు,అశ్వద్ధామ,తేజ,మనోజ్,శివారెడ్డి,రవీంద్రరెడ్డి, మునీశ్వరయ్య, మునెయ్య, సత్యం తులసీ రాం, వ్యవసాయాధికారి సాగరిక,పశువైద్యాధికారిక శిల్పారెడ్డి, విఆర్ఓలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తిరుపతి డివిజన్

గ్రామకంఠం కబ్జా .. అక్రమ నిర్మాణాలు

స్పందించని రెవెన్యూ .. జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు

రామచంద్రాపురం, నవంబర్ 25 ప్రభాతవార్త: గ్రామకంఠానికి చెందిన భూమిలో కబ్జాకు పాల్పడి అక్రమ నిర్మాణాలు చేపట్టడంపై అనుప్పల్లి గ్రామస్థులు మంగళవారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. గ్రామస్థుల ఫిర్యాదు మేరకు.. మండలంలోని అనుప్పల్లి గ్రామ లెక్కదాఖలా సర్వే నంబర్ 184/4 నందు సుమారు 2.50 ఎకరాలు గ్రామకంఠం భూమి కలదు. ఈ భూమిని బొప్పరాజుపల్లి, జగనన్న కాలనీ, అనుప్పల్లి యువత క్రికెట్ పోటీలకు, ఇతర ఆటల పోటీలకు, ప్రభుత్వ కార్యక్రమాలకు సైతం ఇదే భూమిలో నిర్వహిస్తున్నారు. గతంలో ఈ భూమిలో అనేక మంది ఆక్రమణలకు పాల్పడినప్పటికీ రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు. అయితే గత కొద్ది రోజులుగా తిరుపతికి చెందిన జవ్వాది సురేష్, జవ్వాది కుమార్ కలసి ఈ భూమిలో కొంత మేర కబ్జా చేశారు. ఈ విషయమై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ తహశీల్దార్ స్పందించడంలేదన్నారు. దీంతో కబ్జాదారులు రాత్రి వేళల్లో జెసిబిలను వినియోగించి క్లీన్ చేశారు. ప్రస్తుతం గదుల నిర్మాణం చేపట్టడంతో రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్ళినప్పటికీ కనీస స్పందన లేదన్నారు. ఈ నేపథ్యంలో గదుల నిర్మాణం కొనసాగించడం పట్ల ఆగ్రహించిన గ్రామస్థులు, యువత జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసి కబ్జాకోరుల నుండి గ్రామకంఠం భూమిని కాపాడాలని కోరారు.

అన్నదాతకు అండగా ప్రభుత్వం : ఎమ్మెల్యే

వడమాలపేట, నవంబరు 25 ప్రభాతవార్త: అన్నదాతలకు ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని వారి సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యమని నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ తెలిపారు. మంగళవారం వడమాలపేట మండలంలోని టీసీ అగ్రహారంలో అన్నదాత సుఖీభవ,రైతన్నా..మీ కోసం కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి వెళ్లి రైతులను కలసి కరపత్రలను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కోసం హామీలన్నీ అమలు చేస్తోందని తెలిపారు. టీసీ అగ్రహారం పరిధిలోని భూముల్లో జింక్ సాంద్రత తక్కువగా ఉందని అధికారులు గుర్తించడంతో రైతులకు జింక్ సెల్ఫేట్ ఉచితంగా అందజేశారు. భూసార పరీక్షల పత్రాలను అందజేశారు. గ్రామంలో రైతులు పాడి పరిశ్రమపై ఎక్కువగా ఆధారపడి ఉన్నారని తెలిపారు. రైతులకు అర్హత ఆధారితంగా మినీ గోకులాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు మురళీధర్‌రెడ్డి, ఎంపీడీవో శేషగిరిరావు, తహసీల్దార్ జరీనా, ఏవో విజయకుమార్, టీడీపీ నాయకులు దామయాదవ్, ధనంజయులు నాయుడు, వెంకటయ్య, శివరాయల్, రవిరెడ్డి, దాము, కుమార్, మునిశేఖర్, హేమావతి, లక్ష్మిప్రసన్న, గణపతి రాయల్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీకి సరకులు కొరత - సెక్టార్ సమావేశంలో గగ్గోలు..

**సత్యవేడ

నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలు అవగాహన ఒప్పందం

గూడూరు, నవంబర్ 25 ప్రభాతవార్త: నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలు క్యూఎన్ఎక్స్, ఫై స్క్వేర్ టెక్నాలజీస్ సంస్థలతో అవగాహన ఒప్పందం కుర్చుకున్నారు. క్యూఎన్ఎక్స్ ప్రపంచ వ్యాప్తంగా శాఖలు కలిగిన ఒక ఎన్ఎంసి సంస్థ, వీరి ఉత్పత్తులు ముఖ్యగా రైలు, ఆటోమొబైల్, మెడికల్, రోబోటిక్స్ రంగాలలో, రియల్ టైమ్ ఆపరేటింగ్ సిస్టమ్, హైపర్వైజర్లు, సురక్షిత సిస్టమ్ల డెవలప్మెంట్ టూల్స్ అందించే ప్రపంచ ప్రఖ్యాత ఎంబెడెడ్ సాఫ్ట్వేర్ కంపెనీ ఫై స్క్వేర్ టెక్నాలజీస్, మిషిగన్లో ప్రధాన కార్యాలయం కలిగిన గ్లోబల్ టెక్నాలజీ సంస్థ, ఐసెట్ వీరి అనుబంధ సంస్థ, ఆటోమోటివ్, ఐటీ పరిష్కారాలు, ఎంబెడెడ్ ఇంజనీరింగ్, డిజిటల్ ట్రాన్స్ఫార్మేషన్, డేటా అనలిటిక్స్, నైపుణ్యం కలిగి ఉంది. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ఈ సంస్థలతో ఒపందం ఏకైక సంస్థ వినిది నెల్లూరు, పాఠ్య ప్రణాళికలో అత్యాధునిక ఎంబెడెడ్ మరియు ఆటోమోటివ్ టెక్నాలజీలను సమన్వయం చేయడం ద్వారా విద్యార్థులు పరిశ్రమకు అనుగుణమైన ప్రాయోగిక నైపుణ్యాలను పొందగలరన్నారు. మ్యానేజ్మెంట్ సెక్రటరీ శ్రీ వినయ్ కుమార్, ఫై స్క్వేర్ టెక్నాలజీస్ సిఈఓ శ్రీనివాస్ రాజు మాట్లాడుతూ ఈ ఎంఓయు ద్వారా అధ్యాపకుల అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించబడతాయని అన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ డా.దత్తాత్రేయశర్మ మాట్లాడుతూ ఈ భాగస్వామ్యం ద్వారా మా కళాశాలల వివిధ కొత్త సాంకేతిక పరిజ్ఞానాలను రైలు, ఏవియేషన్, మెడికల్,ఆటోమోటివ్, రోబోటిక్స్లలో అనుసంధానం చేసుకోవచ్చు న్నారు. ఎంఓయు సంతక కార్యక్రమంలో క్యూఎన్ఎక్స్ వైస్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్ జైన్, ఫై స్క్వేర్ సీఈవో శ్రీ రాజు, ప్రిన్సిపాళ్లు డా. రవిప్రసాద్, డా. విశ్వక్ సేన రెడ్డి, అలాగే విభాగాధిపతులు డా. మురళి, డా. నీరజా పాల్గొన్నారు.

నల్లారెడ్డిని పరామర్శించిన నేదురుమల్లి

వాకాడు, నవంబర్ 25 ప్రభాతవార్త: మండల పరిధిలోని ముట్టెంబాక గ్రామ పంచాయతీ సర్పంచ్ నల్లారెడ్డి అనిల్ కుమార్రెడ్డి, వాకాడు మండలం వైసీపీ ఉపాధ్యక్షుడు నల్లారెడ్డి మధుసూదన్ రెడ్డిల తల్లి లీలావతిమ్మ ఇటీవల మృతి చెందింది. మంగళవారం రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ ఆఫ్ మాజీ చైర్మన్ నేదురుమల్లి ముట్టెంబాక గ్రామంలో ఉన్న మధుసూదన్ రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డిలను పరామర్శించారు. ఆయన వెంట వైసిపి ఎస్ఈసి సభ్యుడు కొడవలూరు దామోదర్రెడ్డి, కల్లూరు సర్పంచ్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు దువ్వూరు విజయభాస్కర్రెడ్డి, వైసిపి వాకాడు మండలం అధ్యక్షుడు ఏనుగు సుధాకర్ నాయుడు, వైకాపా నాయకులు దేవారెడ్డి నాగూర్ రెడ్డి, పాపారెడ్డి శశిధర్రెడ్డి, లోక కళ్యాణ్ రెడ్డి చిట్టమూరు మండలం వైసిపి అధ్యక్షుడు శ్రీనివాసులరెడ్డి, గూడూరు సుధాకర్రెడ్డి, వాకాటి రవికుమార్, వాకాడు, కోట వైకాపా నాయకులు ఉన్నారు.

ఇంజినీర్లపై తేనిటీగలు దాడి!

కోట,నవంబర్ 25 ప్రభాతవార్త : మండలం కోడుగుంట గ్రామంలోని ఇద్దరు ఇంజినీర్లపై తేనీటిగాలు దాడి చేసిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. కోట మండలపరిషత్ కార్యాలయంలో గృహానిర్మాణంపై ఇంజినీర్లుతో, సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం కోడుగుంట గ్రామంలో లేవుట్ ను పరిశీలిచేందుకు అక్కడు గృహనిర్మాణశాఖ గూడూరు డివిజన్ డిఇ,ఎబీర్, ఎఇ భాస్కర్రావులు వేళ్లారు. ఈక్రమంలో లేవుట్లో ఉన్నపళంగా తేనిటిగాలు దాడులు చేసి వారిని గాయాపరిచాయి. దీంతో సమీపంలోని చిట్టేడు ఆరోగ్య కేంద్రంకు చేరుకుని చికిత్సలు చేయించుకుని మేరుగైన వైద్యం కొరకు గూడూరుకు వేళ్లారు.

చెకుముకి పోటీల్లో విజేతలుగా చెన్నూరు విద్యార్థులు

గూడూరు రూరల్, నవంబర్ 25 ప్రభాతవార్త: జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో తిరుపతి సైన్స్ సెంటర్లో జరిగిన జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ పరీక్షలలో చెన్నూరు బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు తరుణ్, ఆదిత్య, మహిద్ అహ్మద్ మొదటి బహుమతి గెలుచుకోవడం జరిగిందని గూడూరు జే.వి.వి. ఉపాధ్యక్షులు చెంచు నారాయణ, నాగరాజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా స్థాయిలో మొదటి బహుమతి వచ్చిన విద్యార్థులను గూడూరు జనవిజ్ఞాన వేదిక సభ్యులు చెన్నూరు బాలుర స్కూల్కి వెళ్లి వారికి బహుమతులు ప్రధానం చేసి టీచర్ల సమక్షంలో వారిని అభినందించారు. రాష్ట్రస్థాయి పరీక్షలలో కూడా మొదటి బహుమతి గెలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జే.వి.వి గౌరవ అధ్యక్షుడు పురుషోత్తమరావు, చెంచు నారాయణ, నాగరాజు, ప్రభాకర్, స్కూల్ హెచ్ఎం బాలనాగమ్మ, వీరాస్వామి, చంద్రశ్రీ, లోకేశ్వరి, శ్రీవాణి, సునీత, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

గూడూరు రూరల్, నవంబర్ 25 ప్రభాతవార్త: మండల పరిధిలోని చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మేకనూరు కొండగుంట, వెందోడు చెన్నూరు, వన్, టూ, త్రీ సచివాలయ పరిధిలోని కుష్ట సస్పెక్టెడ్ కేసులు, ఎల్సిడిసి సర్వేను డిపిఏంవో రాజేంద్ర ప్రసాద్ పరిశీలించారు. వారి వెంట హెల్త్ సూపర్వైజర్ ఎం.మస్తానయ్య హెల్త్ అసిస్టెంట్ రమణయ్య ఉండి కేసులు చూపించి సర్వేను పరీక్షింప చేశారు.

స్త్రీ హింస వ్యతిరేక దినోత్సవం

గూడూరు, నవంబర్ 25 ప్రభాతవార్త : పట్టణంలోని డి.ఆర్.డబ్ల్యు మహిళా కళాశాలలో మంగళవారం అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గూడూరు మండల న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో 7వ అదనపు జిల్లా జడ్జి వెంకటనాగ పవన్ కుమార్ విద్యార్థినీలకు సమాజంలో స్త్రీ యొక్క ప్రాముఖ్యత గురించి, చట్టాలను గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ కౌన్సిల్ కోటేశ్వరరావు, అడ్వకెట్స్ అరవ పార్వతయ్య, మహబూబ్ భాష తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ కార్యక్రమం

గూడూరు, నవంబర్ 25 ప్రభాతవార్త: పెద్ద పోస్ట్ ఆఫీస్ వద్ద అంబేద్కర్ విగ్రహం వద్ద బహుజన సమాజెపార్టీ ఆధ్వర్యంలో మంగళవారం అంబేద్కర్ విగ్రహం వద్ద బహుజన సమాజె పార్టీ కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది బీఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్, రిటైర్డ్ జడ్జి గారైన గుర్రప్ప, తిరువతి జిల్లా బీఎస్పీ పార్టీ నాయకులు పేరాల జయచంద్ర లాయర్ల ఆదేశాలను ప్రకారం గూడూరులో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర బీఎస్పీ పార్టీ కార్యదర్శి భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ కులతత్వ మతతత్వ పెట్టుబడిదారి వర్గాల కూటములకు పత్యుమాయంగా మహాత్మ జ్యోతిరావు పూలే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానంతో మాన్య శ్రీ కాన్సిరాం నడిపించిన మార్గంలో బహుజనులకు అధికారం సాధించడమే బిఎస్పీ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్వి సుబ్బయ్య, మీజూరు సుబ్రహ్మణ్యం, బియసె పి పార్టీ ఇన్చార్జి పట్టణ బియస్పి పార్టీ నాయకులు గూడూరు పట్టణ బియస్పి పార్టీ అధ్యక్షులు జి వెంకటేశ్వర్ రాజు, ఉప్పు తోటి వేమయ్య, చాంద్ భాషా, కె.పుల్లయ్య, ముచ్చకాల చంద్రశేఖర్, బీసీ యాదవ నాయకులు, గూడూరు రూరల్ ఇన్చార్జి బీఎస్పీ పార్టీ నాయకులు టీ శేషయ్య గౌడ్, మల్లాపు వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు

గూడూరు, నవంబర్ 25 ప్రభాతవార్త : పట్టణంలోని అశోక్ నగర్ మరియు గమల్లపాలెం ప్రాంతాల్లో అధిక లోడ్ కారణంగా తరచూ విద్యుత్కు అంతరాయం ఏర్పడుతుంది. ఈ సమస్యను స్థానికులు, నాయకులు ఎమ్మెల్యే సునీల్ కుమార్ కు తెలియజేయగా ఎమ్మెల్యే వెంటనే స్పందించి విద్యుత్ అధికారులతో మాట్లాడి నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయించారు. దీన్ని విద్యుత్ శాఖ ఈఈ నరేందర్ రెడ్డి, ఏఈ ఏడుకొండలు, విద్యుత్ శాఖ సిబ్బంది ఏఎంసీ డైరెక్టర్ వేముల సునీల్ ప్రారంభించారు.

మామిడి రైతులకు చెల్లింపులు ఎప్పుడు!

చిత్తూరుహెల్త్, నవంబర్ 25 ప్రభాతవార్త: ఈ సీజన్లో మామిడి పల్ప్ ఫ్యాక్టరీలకు మామిడి సరఫరా చేసిన రైతులకు ఫ్యాక్టరీలు చెల్లించాల్సిన కేజీకి రూ.8 ఎప్పుడు చెల్లిస్తారనేది స్పష్టం చేయాలని రాష్ట్ర ఎపి రైతు సంఘ ఉపాధ్యక్షులు రామానాయుడు నిలదీశారు. ఈ సీజన్లో మామిడి రైతుకు మద్దతు ధర లేకపోవడంతో ప్రభుత్వం ఒక కేజీపై మామిడి రైతుకు రూ.4, ఫ్యాక్టరీలు ఒక కేజీకి రూ.8 చెల్లించడానికి సిద్ధం అయ్యాయన్నారు. అయితే ప్రభుత్వం రైతులకు కేజీకి రూ.4 ప్రోత్సాహక ధరను రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసినా ఫ్యాక్టరీలు చెల్లించాల్సిన కేజీకి రూ.8 ఇప్పటికీ చెల్లించలేదని పరిస్థితి నెలకొందన్నారు. జిల్లాలోని 40 వేల మామిడి రైతులు ఫ్యాక్టరీలకు మామిడిని సరఫరా చేసి నాలుగు నెలలు కావస్తున్నప్పటికీ ఇప్పటి వరకు ఫ్యాక్టరీలు కేజీకి చెల్లించాల్సిన రూ.6 చెల్లించకపోవడం దారుణమన్నారు. ఇటీవల ఎంపీ, ఎమ్మెల్యేలు, కలెక్టర్ కలిసి పల్ప్ ఫ్యాక్టరీల ప్రతినిధులతో సమావేశమై ఫ్యాక్టరీలు చెల్లించాల్సిన కేజీకి రూ.8 సత్వరం చెల్లింపుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించినా ఫ్యాక్టరీలు ఇప్పటి వరకు రైతులకు ఒక్కపైసా చెల్లించలేదని ఆరోపించారు.

నేడు కానిపాకం పాలకమండలి ప్రమాణ స్వీకారం

కాణిపాకం,నవంబర్ 24 ప్రభాతవార్త: సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం స్వయంభు శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానం నూతన పాలకమండలి సభ్యులు బుధవారం ఉదయం పదవీ ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్ తెలిపారు.కాణిపాకం దేవస్థానం పాలకమండలిని నియమిస్తూ సోమవారం దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి హరిజహోర్లాల్ ఉత్తర్వులు జారీ చేసిన విషయం విధితమే.ఈమేరకు 13 మంది టీడీపీ, ఇద్దరు జనసేన పార్టీ, ఒకరు బిజెపీ పార్టీకి చెందిన వారిని సభ్యులుగా నియమించింది. పాలకమండలి సభ్యులుగా వి.సురేంద్రబాబు, అలియాస్ మణినాయుడు, చంద్రశేఖర్రెడ్డి, డాక్టర్ బివి.నరేష్, పరిమి చంద్రకళ, కెఎస్.అనుసూయమ్మ, కత్తి సుధాకర్రెడ్డి, సంధ్యారాణి దేవరకొండ, సునీత గుంటుపల్లె, కొత్తపల్లె శివప్రసాద్, టివి.రాజ్యలక్ష్మీ, ఊట్ల నాగరాజు నాయుడు,శ్రీపతి సతీష్, పెరుమాళ్ సుబ్రమణ్యంరెడ్డి, చల్లా కృష్ణవేణి, పద్మలతా కనకరాజులు, వసంత, వి,శ్రావణిలను సభ్యులుగా నియమిస్తూ సోమవారం ప్రభుత్వ జీఓ విడుదల చేసింది. దీనితో బుధవారం ఆలయంలో పాలకమండలి సభ్యులు ప్రమాణస్వీకారం చేయనున్నట్లు ఈఓ పెంచల కిషోర్ తెలిపారు. అలాగే కోరం వున్నట్లయితే ప్రమాణ స్వీకారం అనంతరం ఛైర్మన్ ఎన్నిక వుంటుందని తెలిపారు. ఇదిలా వుండగా ఇప్పటి వరకు ఎక్స్ అఫిషియో సభ్యులుగా ప్రభుత్వం ఎవ్వరిని నియమించలేదని ఈఓ తెలిపారు.

గూడూరు డివిజన్

మండలంలో ముమ్మరంగా 'రైతన్నా మీ కోసం'

ఓజిలి, నవంబర్ 25 ప్రభాతవార్త: రైతుల సంక్షేమం కోసం రాష్ట్రప్రభుత్వం 'రైతన్నా మీ కోసం' కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోంది. ఈ నేపథ్యంలో ఓజిలి మండల పరిధిలోని రైతుల ఇళ్లకు రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు వెళుతూ వివరాలు సేకరిస్తున్నారు. ఇందులో భాగంగా రైతుల ఇళ్లకు వెళ్లి రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలు, బోర్ల కింద సాగు చేస్తున్నారా లేక చెరువు ఆయకట్టు కింద సాగు చేస్తున్నారా తదితర వివరాలు సేకరించి వారికి అవసరమైన సూచనలు, సలహాలిస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి వరప్రసాద్ తెలిపారు. రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని అవగాహన కల్పించారు.

పక్కాగృహాల నిర్మాణాలు వేగవంతం చేయాలి

కోట, నవంబర్ 25 ప్రభాతవార్త: కేంద్రప్రభుత్వం పీఎంఏవై గ్రామీణ్ 2.0 కింద ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని గృహనిర్మాణశాఖ డిఇ సాబ్జాన్ కోరారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ దిలీప్కుమార్ పర్యవేక్షణలో ఆయన సచివాలయాల గృహనిర్మాణశాఖ ఇంజినీర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎం ఆవాజ్ యోజన గ్రామీణ్ 2.0 కింద కోట మండలంలో 1,865 ఇళ్లు మంజూరయ్యాయని, అందులో 906 గృహాలు నిర్మాణాలు పూర్తయ్యాయని, మిగిలిన గృహాలు వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు. సమావేశంలో ఏఇ భాస్కర్రావు, సచివాలయ ఇంజినీర్లు ఉన్నారు.

రైతుల చెంతకు అధికారులు

కోట, నవంబర్ 25 ప్రభాతవార్త: రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'రైతన్నా మీ కోసం' కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు మంగళవారం మండలంలోని 16 ఆర్ఎస్ఏ కేంద్రాల పరిధిలో వ్యవసాయాధికారి రైతుల ఇళ్లకు వెళ్లారు. ఒక్కో కుటుంబం వద్దకు వెళ్లి ఎంత పంట ఉంది, ఏమి సాగు చేస్తున్నారు, బోర్ల కింద సాగు చేస్తున్నారా, చెరువు ఆయకట్టు కింద సాగు చేస్తున్నారా తదితర వివరాలు సేకరించారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం ఇప్పటికే రెండుసార్లు అన్నదాత సుఖీభవ కింద రైతుల ఖాతాల్లో నగదు జమ చేసిన విషయాన్ని అధికారులు గుర్తుచేశారు. యూరియా కూడా అందుబాటులో ఉందని, కావలసిన రైతులు ఆయా రైతు సేవా కేంద్రాలకు వెళ్లి తెచ్చుకోవాలని సూచించారు. వ్యవసాయాధికారులతో పాటు రెవెన్యూ, మత్స్యశాఖ అసిస్టెంట్ ఇంజినీర్లు రైతులను కలిసి మాట్లాడారు.

రైతన్న మీకోసం ఇంటింటా సర్వే

తడ,నవంబర్ 25 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతన్న మీకోసం సర్వే మండల పరిధిలో అన్ని గ్రామాలలో నిర్వహిస్తున్నామని మండల వ్యవసాయ అధికారి కిరణ్ తెలియజేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా రైతులకు అందిస్తున్న వివిధ పథకాల గురించి రైతులకు వివరించారు పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ పథకాల్లో సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలని అదేవిధంగా ప్రకృతి వ్యవసాయ పద్ధతులు అనుసరించి గోఆధారిత వ్యవసాయం ద్వారా పెట్టుబడును తగ్గించి అధిక దిగుబడులు పొందవచ్చునని ఎరువులు పురుగుమందులు వాడకాన్ని తగ్గించడం ద్వారా ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చునని రైతులకు తెలియజేశారు. ఎఫ్ డి ఓ మహిజ వ్యవసాయ అనుబంధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

కురుగొండ్లతో, ఎమ్మెల్యే విజయశ్రీ భేటీ

వెంకటగిరి, నవంబర్ 25 ప్రభాతవార్త : తెలుగు గంగ అత్యధిక గృహంలో ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణతో సూళ్ళూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ భేటీ అయ్యారు. సులూరుపేట నియోజకవర్గం తెలుగు గంగ నీరు విడుదల చేసే అంశంపై ఎమ్మెల్యే రామకృష్ణతో విజయశ్రీ చర్చించారు. సూళ్ళూరుపేట నియోజకవర్గంకు తెలుగు గంగ ఐదో బ్రాంచ్ కాలవ నుండి నేడు విడుదల చేసే విషయమై ఎస్సీ రాధాకృష్ణమూర్తి తో కూడా ఎమ్మెల్యే విజయశ్రీ చర్చించారు. సూళ్ళూరుపేట నియోజకవర్గంలోని అన్ని చెరువులకు నియోజకవర్గంలోని అన్ని చెరువులకు నీరు నింపుకునే విధంగా విడుదల చేయాలని ఎమ్మెల్యే రామకృష్ణను విజయశ్రీ కోరారు. సోమశిల కండలేరు డ్యామ్లో నీరు పుష్కలంగా ఉన్నాయని వ్యవసాయానికి ఇబ్బంది లేదని ఎమ్మెల్యే తెలిపారు. సమావేశంలో ఈఈ బాపిరెడ్డి, ఏఈలు బాబురావు, సుబ్బారావు తదితరులు ఉన్నారు.

దోషులను కఠినంగా శిక్షించాలి

వెంకటగిరి, నవంబర్ 25 ప్రభాతవార్త: ఏలూరు డిపో పెట్రోల్ బంకులో జరిగిన ఆర్థిక కుంభకోణంలో జరిగిన అసలు దోషులను శిక్షించాలని వెంకటగిరి ఆర్టీసీ డిపో వద్ద ఎస్డబ్ల్యూఎఫ్, ఎన్ఎంయు కార్మిక సంఘం నాయకులు నిరసన తెలిపారు. ఏలూరు డిపో పెట్రోలు కుంభకోణంలో అసలు దోషులను శిక్షించాలి ఎన్ఎంయు కార్యదర్శి కెవి రత్నం తెలిపారు. పెట్రోల్ కుంభకోణంలో అసలు దోషులను పదిలేసి సిబ్బందిని శిక్షించడం విచారకరమని తెలిపారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ అసోసియేషన్ సెక్రటరీ చలపతిరావు, ఎస్డబ్ల్యూఎఫ్ ఉపాధ్యక్షులు ఏవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాలు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

వెంకటగిరి, నవంబర్ 25 ప్రభాతవార్త : రాష్ట్రాల్లో 4 లక్షల ఉద్యోగాలు ఇవ్వాలని సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్లు లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. వెంకటగిరిలోని విశ్వదయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రభుత్వ ఏర్పాటు చేసిన జాబ్ మేళాను ఎమ్మెల్యే ప్రారంభించారు. అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో జాబ్ మేళాలను ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించి నిరుద్యోగులను ఎంపిక చేసినట్లు తెలిపారు. పదో తరగతి నుండి ఇంజనీరింగ్ ఆపై చదువుకున్న వారందరికీ ఉద్యోగాలు వస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ విశ్వనాథం, మాజీ ఏఎంసీ చైర్మన్ లో సీసీ నాయుడు, పులికల్లు రాజేశ్వరరావు, మాజీ మున్సిపల్ వాయిస్ చైర్మన్ రాజేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు సత్యనారాయణ, పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గంగాధర్, నాయకులు ఆనంద్, కురుగొండ్ల భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యూరియాను బ్లాక్ మార్కెట్ తరలిస్తున్నారు!

వెంకటగిరి, నవంబర్ 25 ప్రభాతవార్త: కొందరు ఫర్టిలైజర్ షాపుల వారు యూరియాను బ్లాక్ మార్కెట్కు తరలిస్తున్నారని వైసీపీ ఆర్టిఐ విభాగం నియోజకవర్గ అధ్యక్షులు, కౌన్సిలర్ భారీ కౌన్సిలర్ ఆరి శంకరయ్య తెలిపారు. యూరియాను బ్లాక్ మార్కెటు తరలేకుండా చర్యలు తీసుకోవాలని ఏవో సుజాతకు శంకరయ్య వినతిపత్రం అందజేశారు. ఎరువులను అసలైన రైతులకు అందించాలని కోరారు.

యూరియా నిల్వలు పుష్కలంగా ఉన్నాయి

వెంకటగిరి, నవంబర్ 25 ప్రభాతవార్త : సబ్ డివిజన్ పరిధిలో గల వెంకటగిరి, డక్కిలి, బాలాయపల్లి మండలాల యందు రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహణ కార్యక్రమం ఆధ్వర్యంలో జరిగింది. సందర్భంగా వ్యవసాయ శాఖ వెంకటగిరి సహాయ వ్యవసాయ సంచాలకులు పి అనసూయ రైతులను ఉద్దేశించి ప్రస్తుతము రబి పంటల గురించి రైతులకు వివరించారు. ఇందులో భాగంగా వెంకటగిరి, డక్కిలి, బాలాయపల్లి మండలాలకు సంబంధించి సుమారుగా 18 హెక్టార్లు విస్తీర్ణంలో వరి చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ముమ్మరంగా వరి నాట్లు జరుగుతున్న నేపథ్యంలో అవసరమైన యూరియా మరియు ఇతర ఎరువులు, పుష్కలంగా రైతులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు పీ సుజాత, పి శిరీష, టీ విజయలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

వెంకటగిరి, నవంబర్ 25 ప్రభాతవార్త: మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సిడిపివో శంషాద్ బేగం తెలిపారు. సిడిపిఓ కార్యాలయం ఆవరణలో అంగన్వాడి సిబ్బందికి హింస వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. చట్టాల గురించి తెలుసుకుంటే న్యాయం పొందచ్చని తెలిపారు. న్యాయవాది హేమ గాంధీ మాట్లాడుతూ చట్టాల పట్ల విస్తృతంగా ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. మహిళలు ఆత్మరక్షణ కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన యాప్లను వినియోగించు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వినీషా, న్యాయవాదులు అనుపమ తదితరులు పాల్గొన్నారు.

కైలాసగిరుల మీదుగా రింగ్ రోడ్డు అవసరం : ఎంఎల్సి

శ్రీకాళహస్తి,నవంబర్ 25 ప్రభాతవార్త : ప్రపంచ ప్రసిద్ధి చెందిన దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన దివ్యక్షేత్రానికి కైలాసగిరుల మీదుగా రింగ్ రోడ్డు ఎంతో అవసరమని ఎంఎల్సి కావలి గ్రీష్మ అభిప్రాయపడ్డారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్న ఆమె మంగళ వారం మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి పథంలో పరుగులు తీస్తున్న ఆలయాలలో శ్రీకాళహస్తి ఒకటి అన్నారు. ఇక్కడ భక్తుల సౌకర్యార్థం ప్రస్తుతం అమలు చేస్తున్న పథకాలు బేష్గా ఉన్నాయని ఆమె ప్రసంశించారు.అయితే తమకు సుమారు 40 సంవత్సరాల నుంచి శ్రీకాళహస్తిలో అనుబంధం ఉందన్నారు. ప్రతి రోజూ ఇక్కడకు సుమారు 20వేల మంది భక్తులు వస్తున్నట్లు దేవస్థానం రికార్డులు చెబుతున్నాయని కాబట్టి ఇక్కడ పార్కింగ్ సమస్య జటిలంగా ఉందన్నారు.కాబట్టి కైలాసగిరుల మీదుగా దక్షిణ రింగ్ రోడ్డు నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ రింగ్ రోడ్డు ప్రతిపాదనను రూపొందించి తనకు సమర్పించాలని గ్రీష్మా ఎంజిఎం డైరెక్టర్ మయూర్కు సూచించారు. ఈ ప్రతి పాదన అమలుకు స్థానిక శాసనసభ్యుడు బొజ్జల సుధీర్రెడ్డితో కలసి ప్రయత్నిస్తామన్నారు. శ్రీనివాస్,విష్ణు, గుడ్లూరు మల్లికార్జున్ నాయుడు, డైరెక్టర్ మయూర్ తదితరులు పాల్గొన్నారు.

పద్మావతి సారేకు... తిరుపతిలో భక్తితో పూజలు

తిరుపతి,నవంబర్ 25ప్రభాతవార్త: తిరుచానూరు పద్మావతిఅమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో చివరిదైన పంచమీతీర్థం రోజు తిరుమల నుండి సారేను తీసుకురావడం ఆనవాయితీ. ఈ సారేను మంగళవారం ఉదయం టిటిడి అధికారులు భక్తిశ్రద్ధలతో తలపై పెట్టుకుని కాలినడకన ఆధ్యాత్మిక నగరం తిరుపతి అలిపిరి నుండి నగరవీధుల్లో ఊరేగింపుగా తీసుకెళ్ళారు. ఆ సమయంలో సారేకు తిరుపతివాసులు భక్తిశ్రద్ధలతో స్వాగతం పలికి కర్పూర హారతులిచ్చి మొక్కులు తీర్చుకున్నారు. సారేకు రాయలసీమ రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి, కొట్టేసుబ్రమణ్యంరెడ్డి, జేజిరెడ్డి, పొన్నాల సుధాకర్,మహిళలు స్వాగతం పలికి సారేతో కలసి ఊరేగింపుగా వెళ్ళారు.

జాతీయస్థాయికి ఎంపికైన రేణిగుంట విద్యార్థులు

రేణిగుంట, నవంబర్ 25 ప్రభాతవార్త : పట్టణానికి చెందిన విద్యార్థులు 69వ ఎస్జిఎఫ్ రాష్ట్రస్థాయి కరాటే ఛాంపియన్షిప్ 2025 పోటీల్లో వివిధ పతకాలు సాధించి జాతీయస్థాయి పోటీలకు అర్హత పొందారు. రేణిగుంటకు చెందిన విద్యార్థులు అండర్ 14 క్యాటగిరి 25 కేజీ నందు ఎన్ చరణ్ కాంస్య పతకం, అండర్ 17 క్యాటగిరి 50 కేజీ నందు ఎస్ ఇమ్రాన్ కాంస్య పథకం, అండర్ 19 క్యాటగిరి 35 కేజీల్లో పి గణేష్ కాంస్య పతకం, అండర్ 82 కేజీలో బి నాగస్వాలి బంగారు పతకం చేజిక్కించుకొని అందరి మన్ననలు పొందుతున్నారు. కోచ్ ఎం. కుమారషన్ముగం, కరాటే అభిమానులు అభినందించారు.

బ్యాంకు మనుగడకు డిపాజిట్లు సేకరించాలి

దేవస్థానం సహకరించాలి-టౌన్బ్యాంకు మొద